అంబికా రసాయనాలు ఫార్మసీ (రిజిస్టర్డ్)
సర్వరోగ నివారిణి
రక్తవృద్ధి బలము
చేకూర్చు దివ్యమూలిక
ఫలరసాయనం
పరిణామశూలహర
పరిణామశూలలకు
దివ్యౌషధము
5 రోజుల్లో నొప్పి తగ్గి నడవగలరు
ఆయుర్వేద ఔషధములు లభించును
హెడ్ ఆఫీసు - మార్టేరు
ప.గో. జిల్లా

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd No H 506. FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 296

విజయవాడ, సోమవారం 1-2 1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

విజ్ఞులు కోరుకొనే బ్రాండీ వారి
బ్రూటూలీ
త్రాగండి!
ఇండియా క్లీనింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ-2.
ఆంధ్రదేశ-మీ ఏజెంట్లు
ఆక్మి ట్రేడ్ ఏజెన్సీస్
విజయవాడ-1

'హిందీకై తొందర తగదు': నలుగురు అగ్రనాయకుల వెంపురిక

నెహ్రూ హామీని అమలు చేయాలని కామరాజ్, సంజీవరెడ్డి, ఘోష్ నిజలింగప్పగారల హితవు

బెంగుళూరు, జనవరి 31—

హిందీ విషయంలో నెమ్మదిగా వ్యవహరించవలసినదని హిందీభాషా ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్, కేంద్ర ఉక్కు, గనుల శాఖల మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేటి రాత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ నిజలింగప్ప 62 వ జన్మదినోత్సవ సభలో మాట్లాడుతూ ఈ నలుగురు నాయకులూ ఎవరికి వారు పై రీతిని ప్రకటించారు

ఈ సభకు అనేకమంది ప్రముఖులు హాజరయ్యారు. హిందీ భాషా ప్రాంతవాసులకు కాంగ్రెస్ అధ్యక్షుడు మొదట విజ్ఞప్తి చేశారు. తక్కినవారు దానిని సమర్థించారు.

హిందీ తొందరపాటుగా అమలు చేయరాదని వారు కోరారు. హిందీ భాషేతర ప్రజల కోరినంత కాలం ఇంగ్లీషు సహభాషగా ఉండనీ, కీర్తిశేషులు జవహర్ లాల్ నెహ్రూ [illegible] "నెహ్రూ [illegible] పెట్టవలసినదిగా [illegible] అని, హిందీ భాషేతరులపై హిందీని బలవంతంగా రుద్దవద్దని హిందీభాషీయులకు విజ్ఞప్తి చేస్తున్నాం" అన్నారు శ్రీ కామరాజ్.

శ్రీ కామరాజ్ తమిళంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు "యుగయుగాలనాటినుంచి నేటివరకు మన దేశంలో వివిధభాషలు ఉన్నప్పటికి సాంస్కృతికంగా మనది సమైక్య దేశమే. దేశం ఉత్తరాదినుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు ఏలాంటి కష్టమూ లేకుండా ప్రజలు పూర్వం సంచరించేవారు.

"స్వాతంత్ర్య సాధన అనంతరం, దేశాన్ని రాజకీయంగానూ పరిపాలనాపరంగానూ సమైక్యంతోను కాపాడేందుకు అందరికీ సంబంధించి ఒక భాషను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. అందుకు హిందీని ఎన్నిక చేయడం జరిగింది. తత్ఫలితంగా ఇతరులపై పెత్తనం చేయడానికి హిందీ వచ్చినదని ఎవరూ భావించకూడదు.

"హిందీభాషా ప్రాంతాలలోని వారిలో కొందరు తొందరపాటు చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఇంగ్లీషును ఒక్కసారిగా తుడిచి తీసివేయడం సులభం కాదు. ప్రస్తుతానికి ఇంగ్లీషును తొలగించవలసిన అవసరమే లేదు. హిందీ భాషేతర ప్రజలు కోరినంత కాలం ఇంగ్లీషును సహభాషగా ఉంచాలని శ్రీ నెహ్రూ స్పష్టంగా చెప్పారు. శ్రీ నెహ్రూ ప్రకటన మేరకు హిందీ భాషా ప్రజలు కట్టుబడి ఉండాలి.

ప్రధాని శాస్త్రి హామీ

తిరువేంద్రం, జనవరి 31: ఇంగ్లీషు స్థానంలో అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడంవల్ల తమిళ భాష అభివృద్ధికి ఎట్టి అంతరాయం కలుగబోదని, ఉద్యోగాలలో హిందీభాషేతర ప్రాంతీయుల నియామకంలో ఎట్టి చిక్కులు ఉండబోవని ప్రధాని శాస్త్రి నేడిక్కడవారు స్పష్టంచేశారు.

హిందీ ఎవరు స్వేచ్ఛా బలవంతంగా రుద్ద ఒడుతున్నదన్న భావనకు ప్రాతిపదిక లేదని ఆయన పేర్కొంటూ ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించవలసిందిగా మద్రాసు ప్రజలను కోరారు.

తిరువేంద్రం కార్పొరేషన్ తనకు సమర్పించిన పౌర సన్మానానికి శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ హిందీ సమస్యపై మద్రాసులో జరిగిన సంఘటనలు తనకు ఆత్యంత [illegible] దిగ్భ్రాంతిని కలిగించినవని [illegible]

[illegible] కారణం అవ్వకుండా దానికి ప్రత్యామ్నాయం ఏదయినా ఉన్న పక్షంలో మనం సాధ్యమయినంత జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రభుత్వం చేసినదానికి తమిళ ప్రజలు వివిధంగా నైరాశ్యతకు నన్నది నా విశ్వాసం" అన్నారు శ్రీ శాస్త్రి.

"ఆహార మండలాలు రద్దు కావాలి"

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల తీర్మానం

విజయవాడ, జనవరి 31 : విజయవాడ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యాలయంలో రెండురోజులుగ ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల ప్రత్యేక సమావేశపు మొదటిరోజు సభలో ఆహార మండలాలు రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీ కె. రోశయ్యగారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ కోనేరుపాటి వెంకటేశ్వరరావుగారు తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ తాళ్ళూరి నరసయ్యగారు తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ కొల్లి వెంకటేశ్వర్లుగారు తీర్మానాన్ని విశదీకరించాలని కోరుతూ కేవలం ఆహార మండలాలు రద్దయినంతమాత్రాన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం ఉండదని, దీనివలన రాష్ట్రంలో స్వేచ్ఛావ్యాపారం సాగవలసిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు.

తీర్మాన ప్రతిపాదకులు శ్రీ కె. రోశయ్యగారు విశదీకరిస్తూ నలుగురుసభ్యుల కమిటీ ఆహారమండలాలు రద్దుచేయడం మేలనుకుంటూ ఈ మండలాలు నిష్ప్రయోజనమని, ఒకే మండలంగా నిర్మించబడిన ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛావ్యాపారానికి దారితీయగలదని ప్రకటించారు.

ఆహార సదస్సులలో సభ్యులు పాల్గొనలేదు తమిళులు, మొక్కజొన్నల మొదలగునవి కూడ చేర్చిన కారణంగా నష్టములు ఎక్కువగా నుండే ప్రాంతాలనుండి ఆ ప్రాంతాల అవసరములు తీర్చి మిగిలిన సరుకునైనా అవసరప్రాంతాలకు రవాణా చేయుటానికి వీలులేకపోతున్నదని, అందువల్ల ఆహారం స్వేచ్ఛగా దేశంలో రవాణా అయి అవసరప్రాంతాల కన్నిటికి ఉన్నదా లేదా అనవలసినంటే ఆహారమండలాలు రద్దు కావటం ఒక్కటే అవసరం అని. ఉద్ఘాటించారు.

లెవియక పిరపాటున తగుచున్న సాంకేతిక లోపాలను కూడ సి. ఐ. శాఖవారు గొప్ప దోషాలుగా పరిణమించి కఠినశిక్షలు విధిస్తున్నారని, రాష్ట్రప్రభుత్వంవారు ఈ విషయం గమనించి బుద్ధిపూర్వకంగా జరగని చిన్న చిన్న లోపాలను గోరంతలు కొండంతలుగా చిత్రించి శిక్షలు విధించవద్దని విజ్ఞప్తి చేస్తూ మనో తీర్మానం చేశారు. శ్రీ కొల్లి నర్సింహమూర్తిగారు ఈ తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ కె. రోశయ్యగారు తీర్మానాన్ని సమర్థిస్తూ నలుగురుసభ్యుల కమిటీ ఆహారమండలాలు రద్దుచేయడం మేలని [illegible] ఈ సమస్యను [illegible] ప్రత్యామ్నాయం [illegible] ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛావ్యాపారానికి దారితీయగలదని ప్రకటించారు.

హిందీ వ్యతిరేకోద్యమం: ప్రధానమంత్రితో కామరాజ్ చర్చ

బెంగుళూరు, జనవరి 31: మద్రాసు రాష్ట్రంలోని హిందీ వ్యతిరేక ఉద్యమం వల్ల కలిగిన పరిస్థితిని గురించి ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ సమావేశమయ్యారు. [illegible] శ్రీ శాస్త్రి ఢిల్లీనుంచి తిరువేంద్రం వెడుతూ ఇక్కడ కొద్ది సేపు ఆగారు.

మధురైలో 144 వ సెక్షన్

మధురై పట్టణంలో నేటినుంచి 15 రోజులపాటు 144 వ సెక్షన్‌ను అమలు చేస్తూ కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

పట్టణంలోని నేటి పరిస్థితులలో సమావేశాలు, సభలు, వీధులలో ప్రదర్శనం వంటివి జరగడం వల్ల శాంతికి ప్రమాదం కలుగుతుందనీ, అందువల్ల ఈ ఉత్తర్వు చేశామనీ ఆయన చెప్పారు.



చైనా కమ్యూనిస్టులపై ప్రధాని శాస్త్రి విమర్శ

కేరళలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ప్రారంభోత్సవం

త్రిశూర్, జనవరి 31—

చైనా దురాక్రమణకు సంబంధించి భారతి, చైనాలకు అతివాద కమ్యూనిస్టులు ఒకే స్థాయిని ఇవ్వడం ఆశ్చర్యంగా ఉన్నదని నేడిక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ అన్నారు

భారత చైనా సరిహద్దు వివాదంపై అతివాద కమ్యూనిస్టుల వైఖరిని శ్రీ శాస్త్రి నిశితంగా విమర్శిస్తూ ఇలా అన్నారు.

"ఈ వివాదంలో నేటి ప్రతిష్ఠంబనకు బాధ్యత భారత దేశానిదే అని అతివాద కమ్యూనిస్టులు అంటున్నారు. ఈ విషయంలో ఏదో ఒక విధమైన అంగీకారానికి రావడంలో భారత దేశమే ముందుకు రావాలని కూడా వారు కోరుతున్నారు. ఇందుకు అనుగుణంగా వ్యవహరించనందుకు వారు ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నారు.

"అయితే ఈ సమస్యకు సంబంధించి మనం చాలా ఉదారంగానే వ్యవహరించాం. కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరించాం. వీటివైపునుంచి సమాధానమే లేదు. పైగా చైనా ఈ ప్రతిపాదనలను త్రోసివేస్తూ వ్యాఖ్యానం చేసింది.

"నేడు దేశం క్లిష్ట పరిస్థితిలో ఉంది. ప్రజలలో వైఖరి పతనం కలిగే ధోరణిలో కొందరు మాట్లాడడం చాలా దురదృష్టం. ఇలాటి విధానాన్ని సహించే నీతి లేదు. మన పవిత్ర భూమిలోని ప్రతి అంగుళమూ మనకు ముఖ్యమే. భారతీయులలో ఏ ఒక్కరయినా మరో విధంగా భావించడం అక్షమ్యకరం

కమ్యూనిస్టుపార్టీకి మనదేశంలో ఉన్న ప్రజాస్వామ్యవిధానం పై నిజంగా విశ్వాసంలేదు. వారు అధికారంలోకి వస్తే మనకు క్షేమం ఉన్నా లేకపోయినా మనపై రుద్దుతారు. మన దేశానికి నిజంగా ఉపయోగపడేది కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజాస్వామ్య సామ్యవాదమే"

కొత్త రకం జొన్న పంట ఆంధ్రలో పయోగం

న్యూఢిల్లీ, జనవరి 31 కొత్తరకం జొన్నపంట పండించడానికి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్, మైసూర్, గుజరాత్, రాజస్థాన్, మద్రాసు రాష్ట్రాల్లో 140 లక్షల ఎకరాలను ఎన్నిక చేసి పెట్టి అధికారవర్గాల వారు తెలియజేశారు.

ఈ కొత్తరకం జొన్న పంట పేరు "సంకరమ్ [illegible]-1" అని తెలుస్తున్నది.

రాష్ట్రంలో 3 లక్షల టన్నుల బియ్యం నిల్వ

తరుగు నెలలలో ఎద్దడి నివారణకు ప్రభుత్వ చర్య: చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 31 :

తరుగు నెలలలో వినియోగార్థమై 3 లక్షల టన్నుల బియ్యపు నిల్వలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థిక వాణిజ్య శాఖా మాత్యులు డా॥ మర్రి చెన్నారెడ్డి వెల్లడిచేశారు.

లోటు రాష్ట్రాలలో సంపిణీకై మరో 7 లక్షల టన్నుల బియ్యాన్ని ఆహార వ్యాపార సంస్థకు అందచేయటానికి కూడ ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆయన ప్రకటించారు.

ఈ ఉదయం ఉస్మాన్‌గంజ్‌లో జరిగిన తెల్లవారాజా ఆహార వ్యాపారస్థుల, మిల్లు యజమానుల సంయుక్త సమావేశానికి [illegible] ప్రారంభోపన్యాసం చేశారు. సరఫరాలలో [illegible] వినియోగదారులకు బియ్యాన్ని, ఇతర ఆహార ధాన్యాల్ని, నిర్ణీత ధరలకే విక్రయించాలనని తాము హామీ ఇవ్వాలని ఆయన వ్యాపార వర్గానికి విజ్ఞప్తి చేశారు. సమాజం పట్ల తమకు గల బాధ్యతల్ని వ్యాపార వర్గం గుర్తించి ప్రవర్తించినట్లయితే ప్రభుత్వం తన పూర్తి సహాయ సహకారాలు వారికి అందజేయగలనని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ చేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడైన శ్రీ ఎస్. రామచార్ ఈ సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలంగాణాలోని 9 జిల్లాల నుండి ప్రతినిధులు, హైదరాబాదు జిల్లా కలెక్టరు శ్రీ టి. వి. రామన్, అనేక వర్గంలో ఆహార సమస్యా పరిష్కారం అసంభవమనీ, అర్థిక మంత్రి, వివరించారు.

(మిగతా 3 వ పేజీచూడండి)

సమస్య అని తమ ప్రారంభోపన్యాసంలో శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎప్పుడు ఆహార సమస్య తలెత్తినా సర్వసాధారణంగా వ్యాపార వర్గాన్నే దుయ్యబడుతుంటారనీ, అయితే తాను మటుకు ఆ కోవకు చెందిన వ్యక్తిని కానని ఆయన అన్నారు. ఆహార సమస్య ఎప్పుడు ఉద్భవించినా దానికి అనేక కారణాలుంటాయి. ఉత్పత్తిదారులలోనే ఒక వర్గం ధాన్యాన్ని విడుదల చేయక దాచిపెడుతుంటారు. ఆ రకంగానే గ్రామాలలోని చిన్న తరహా వ్యాపారస్థులు ధాన్యాన్ని దాచి పెడ్తుంటారు. అటువంటి కంపెనీలు ఏ మేరకు వినియోగదారులకు [illegible] నిల్వ చేస్తుంటారు. ఇప్పుడు ఆహార సమస్య ఉత్పన్నం కావటానికి కారణాలే వేరు. కేవలం పెద్ద వ్యాపారస్థులనే దండించి ప్రయోజనం లేదని ఆయన వివరించారు.

ఈ సంవత్సరంలో దేశం మొత్తం మీద బియ్యం ఉత్పత్తి 4 కోట్ల టన్నులుంటుందని అంచనా వేశారనీ, ఇది గత సంవత్సరం కంటే ఎక్కువనీ డా. చెన్నారెడ్డి అన్నారు.

అయితే ఈ సంవత్సరం 2.3 శాతం జనాభా కూడ అధిక మవుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలనీ ఆయన హెచ్చరించారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వము, ఆహార వ్యాపార సంస్థ, వ్యాపార వర్గాల మధ్య సామరస్యం, సహకారం ఎంతో ముఖ్యమని, అది లేని వర్గంలో ఆహార సమస్యా పరిష్కారం అసంభవమనీ, అర్థిక మంత్రి, వివరించారు.

'అకాడమీల నిర్వహణ అనధికారులకే వదలాలి'

ప్రభుత జోక్యం తగదని హైద్రాబాద్‌లో కేంద్రమంత్రి హజర్నవిస్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 31 :

అకాడమీల నిర్వహణ అనధికారుల చేతికి వదలివేయాలని, వీటి యాజమాన్యంలో అక్రమాలు జరిగినపుడుమాత్రమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి శ్రీ ఆర్. ఎం. హజర్నవిస్ నేడిక్కడ చెప్పారు.

అకాడమీల నిర్వహణలో అధికారుల భాగస్వామ్యానికి తాను పూర్తిగా వ్యతిరేకినని ఆయన అన్నారు.

ఇక్కడ ప్రథమ అఖిలభారత సాంస్కృతిక సమావేశాలు శ్రీ హజర్నవిస్ అధ్యక్షత వహించారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభలకు నేటి ఉదయం జూబ్లీ హాలులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు.

భాషురలతో అసంతృప్తి ఎక్కువగా కాస్తున్నదని శ్రీ హజర్నవిస్ అన్నారు.

అకాడమీ కార్యక్రమాలను సమన్వయం చేసి, ఉత్తమంగా నిర్వహించిన పక్షంలో ఈ అసంతృప్తి తొలగి మార్పు సంభవించగలదని ఆయన చెప్పారు.

సంప్రదాయ సిద్ధమైన జానపదులు సాంస్కృతి పరిరక్షణకు ప్రజల కృషిని శ్రీ హజర్నవిస్ ప్రశంసించారు.

ఇటీవల తాను కూచిపూడి సందర్శించినప్పుడు అక్కడి తన అనుభవాలను గురించి ఆయన పేర్కొంటూ మనమారు పది, పన్నెండు బ్రాహ్మణ కుటుంబాలు నివసిస్తూ కూచిపూడి నృత్యాన్ని ఇంకా పరిరక్షించుకుంటూ వస్తున్నారని అన్నారు.

సాంస్కృతిక రంగాలలో ప్రజలు, ప్రభుత్వం మధ్య సంబంధాలు పెంపొందాలని ఆయన చెప్పారు.

సాంఘిక అభ్యుదయం ప్రజలు గుర్తించే టట్టుచేయడంలో అధ్యంకులను తోలగించవలసిందిగా భావుకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అవసరమైన పక్షంలో వారు పనుర్భవించి, ప్రభుత్వం తోటుపాట్టుపడి బహిర్గతం చేయవచ్చునని ఆయన చెప్పారు.

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు కేంద్ర మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఇటువంటి మహాసభలు ప్రతియేటా జరుగగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.

కళాప్రాంతీయ, జాతీయ అవధులు దాటి విశ్వజనీనమై పరిగా రూపొందుతున్నదని ఆయన అన్నారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్ దాస్ సందర్శకులకు స్వాగతం చేశారు.

శ్రీ టి. గోపాలరెడ్డి, శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీ చిట్టబత్తిన కృష్ణశాస్త్రి ప్రభృతులు ఈ సభలకు హాజరైనారు.

"ఆహార మండలాలు రద్దు కావాలి"

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల తీర్మానం

విజయవాడ, జనవరి 31 : విజయవాడ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యాలయంలో రెండురోజులుగ ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల ప్రత్యేక సమావేశపు మొదటిరోజు సభలో ఆహార మండలాలు రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీ కె. రోశయ్యగారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ కోనేరుపాటి వెంకటేశ్వరరావుగారు తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ తాళ్ళూరి నరసయ్యగారు తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ కొల్లి వెంకటేశ్వర్లుగారు తీర్మానాన్ని విశదీకరించాలని కోరుతూ కేవలం ఆహార మండలాలు రద్దయినంతమాత్రాన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం ఉండదని, దీనివలన రాష్ట్రంలో స్వేచ్ఛావ్యాపారం సాగవలసిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు.

తీర్మాన ప్రతిపాదకులు శ్రీ కె. రోశయ్యగారు విశదీకరిస్తూ నలుగురుసభ్యుల కమిటీ ఆహారమండలాలు రద్దుచేయడం మేలనుకుంటూ ఈ మండలాలు నిష్ప్రయోజనమని, ఒకే మండలంగా నిర్మించబడిన ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛావ్యాపారానికి దారితీయగలదని ప్రకటించారు.

ఆహార సదస్సులలో సభ్యులు పాల్గొనలేదు తమిళులు, మొక్కజొన్నల మొదలగునవి కూడ చేర్చిన కారణంగా నష్టములు ఎక్కువగా నుండే ప్రాంతాలనుండి ఆ ప్రాంతాల అవసరములు తీర్చి మిగిలిన సరుకునైనా అవసరప్రాంతాలకు రవాణా చేయుటానికి వీలులేకపోతున్నదని, అందువల్ల ఆహారం స్వేచ్ఛగా దేశంలో రవాణా అయి అవసరప్రాంతాల కన్నిటికి ఉన్నదా లేదా అనవలసినంటే ఆహారమండలాలు రద్దు కావటం ఒక్కటే అవసరం అని. ఉద్ఘాటించారు.

లెవియక పిరపాటున తగుచున్న సాంకేతిక లోపాలను కూడ సి. ఐ. శాఖవారు గొప్ప దోషాలుగా పరిణమించి కఠినశిక్షలు విధిస్తున్నారని, రాష్ట్రప్రభుత్వంవారు ఈ విషయం గమనించి బుద్ధిపూర్వకంగా జరగని చిన్న చిన్న లోపాలను గోరంతలు కొండంతలుగా చిత్రించి శిక్షలు విధించవద్దని విజ్ఞప్తి చేస్తూ మనో తీర్మానం చేశారు. శ్రీ కొల్లి నర్సింహమూర్తిగారు ఈ తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ కె. రోశయ్యగారు తీర్మానాన్ని సమర్థిస్తూ నలుగురుసభ్యుల కమిటీ ఆహారమండలాలు రద్దుచేయడం మేలని [illegible] ఈ సమస్యను [illegible] ప్రత్యామ్నాయం [illegible] ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛావ్యాపారానికి దారితీయగలదని ప్రకటించారు.

కృశ్చెవ్ పతనానికి కారణం అమెరికా గోధుమల దిగుమతి

వాషింగ్టన్, జనవరి 31 :

సోవియట్ మాజీ ప్రధాని నికితా కృశ్చెవ్ అమెరికా నుంచి గోధుమలు కొనుగోలు చేయడం ఆయన పతనానికి కారణభూతమైనదని నేటి రాత్రి ఇక్కడ విడుదలైన నివేదికలో తెలియజేయబడింది.

ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల కమిటీకి చెందిన ఉపసంఘం దర్యాప్తులో వెల్లడించిన అంశాలు ఈ నివేదిక ప్రకటించింది.

1963 సోవియట్ యూనియన్ చెప్పనత్తున అమెరికా గోధుమలు కొనుగోలు చేయడం, ఒక దేశంలో శ్రీ కృశ్చెవ్ నిలదొక్కుకోవడానికి దెబ్బతీసింది ఈ నివేదిక పేర్కొన్నది.

ఇటీవల ఈ ఉపసంఘం రష్యాలో ఒక "లాక్" నా విచ్ఛిన్నంచేసి, సోవియట్ యూనియన్‌లో అంతర్యుద్ధాలు చెలరేగి నాటి ఉత్తర అమెరికాలో పంట కోసినంటుకు వ్యవసాయరంగంలో వారు శ్రీ కృశ్చెవ్‌కు వోటు బూనుతి అడిగిన విషయం మీకు తెలుసునా?" అని అధ్యక్షు ఆయనకు చెప్పడం గమనించాలంటే ఈ నివేదిక పేర్కొంది.

సోవియట్‌లో అధికారంలో ఉన్నవారి స్వార్థ ప్రయోజనాలు అనుగుణంగా శ్రీ కృశ్చెవ్ తొలగింపబడుతూ వస్తున్నారని, న్యూయార్క్ సమస్య సమయంలో సైనిక వాలు కుట్ర అణచివేసి గమనించారని ఈ నివేదిక పేర్కొన్నది.

వస్తుంది! ఆదరలా అన్ని ముఖ్యకేంద్రాలలో చిడుదల!
కౌసల్యాప్రొడక్షన్స్
మంచిరోజులువస్తాయి
నిర్మాతలు S. జీవనారాయణ, P.C. బాలకృష్ణదాసు
దర్శకత్వం

ఉత్తమదర్శకుడు, ఉత్తమసంగీతదర్శకుడు, ఉత్తమకళా కారులు కలసి నిర్మించిన ఉత్తమచిత్రం!!!
సుమంగళి
తప్పక చూడండి!

EXHIBITION
OF
FURNISHINGS & HOUSEHOLD LINENS
ప్రఖ్యాత ఉత్పత్తిదార్ల నుండి సేకరింపబడినవి
ఈ ప్రదర్శన కాలములో 10% ప్రత్యేక తగ్గింపు
మా ప్రదర్శనకు విచ్చేసి, మాచేత సేకరింపబడిన 1965 మోతస్, అందమైన, అలంకార వస్త్రములను స్వయముగా తిలకించండి.
INDIA SILK HOUSE
192, MOUNT ROAD, MADRAS-2. Phone 86524 & 83647
FURNISHING DEPARTMENT UPSTAIRS

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7:
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9

మంగళవారం: ఫిబ్రవరి 2:

హైదరాబాద్—ఎ

405.4

ఉ 6. 30 కార్యక్రమ వివరణ 6. 45 భక్తిరంజని 6. 55 సూక్తి ముక్తావళి 7 15 సంకీర్తనం 7. 30 నాదస్వరం 7 45 హిందుస్థానీరాగ్ 8. 15 విజయవాడ వరకు

మ 11. 45 ఉన్నత పాఠశాలలకు 12 15 గీత్, భజన్ 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 వనితావాణి 1. 30 వాద్యగోష్ఠి 1. 40 హిం. వా 2. 00 గీత్, భజన్ 2. 10 ఉ. వా 2. 20 తిలా వదన్

సా 6. 00 స్థానిక ప్రకటనలు 6. 05 ప్రాం వా 6. 15 ప్రస్తుతాంశం 6. 20 బి వరె 7. 15 బి వరె 7. 45 రేడియో వార్తావాహిని 8. 00 మీరు కోరిన పాటలు 8. 30 మగం సంగీత్ 8. 50 విరామ సంగీతం 8. 55 ప్రస్తుతాంశం 9. 15 ఉ. వా 10. 00 ఖయాల్ 10. 35 వాతావరణ సూచన.

హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీ)

విశాఖపట్నం

322.6 మీ

సా 6. 00 నుండి రా. 9. 30 వరకు

ఉ 6. 30 ఎ వరె 8. 00 ఎ వరె.

మ. 11. 45 ఎ వరె 2. 10 గమి పద్మవాళం

సా. 6. 00 ఎ వరె 6. 20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 జానపద గేయాలు 7. 45 ఎ వరె 8. 45 ఎ వరె 9. 15 అభిజ్ఞల అభిప్రాయం 9. 30 ఎ వరె 10. 00 గమి పద్మవాళం 10. 30 ఎ వరె 10. 35 వరకు సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ. 6. 30 ప్రసార వివరాలు 6. 45 [illegible] 6. 55 సూక్తి ముక్తావళి 7.15 [illegible] 7. 30 భజన్ పద్మశ్రీ 8. 15 [illegible] 8. 30 [illegible] 11.48 [illegible] 12. 15 వార్తలు— [illegible] 12. 30 కార్మికుల కార్యక్రమము

కొనసాగింపు

విడవలూరు పంచాయతీ

Roc No. 35-65 D 29-1-65

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా విడవలూరు గ్రామ పంచాయతీకి గుమస్తా, బిల్ కలెక్టరు కావలసి యున్నారు. ప్రభుత్వం గుర్తించిన అర్హతలు, (క్వాలిఫికేషన్లు) గల అభ్యర్థుల దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడును. సాధారణ స్కేలు మరియు జీతం., డి. ఏ. యివ్వబడును. దరఖాస్తులు ది. 12—2—65 మధ్యాహ్నం 5 గంటల వరకు ఆఫీసులో తీసుకొనబడును. మరిన్ని వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవలెను.

టి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

టెండరు నోటీసు

విడవలూరు పంచాయతీ

Roc No. 36-65 D 29-1-65

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా విడవలూరు గ్రామపంచాయతీకి, స్టేషనరీ అర్టికిల్సు, Steel or Iron Furniture, Wooden Furniture, Dust Bins మొదలైనవి సప్లయిచేయుటకు 15—2—65 తేది సాయంత్రం 3 గం.ల వరకు పంచాయతీ ఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఆరోజు సాయంత్రం 4 గం.లకు టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనగలరు.

నంబరు	వివరము	ధరావతు
1.	స్టేషనరీ అర్టికిల్సు.	25—00
2.	స్టీలు, Wooden Furniture ఒక్కొక్కదానికి	30—00
	2 అలమారాలు. 15 కుర్చీలు. 2 పెద్ద కుర్చీలు, 2 టేబుల్సు 2 మీటింగు టేబుల్సు, 2 స్టూల్సు, 2 టేబుల్సు, 1 రికార్డు రేక్ Record Rack 1 బిల్ కలెక్టరు డస్కు, 2బెంచీలు, 1 టీసుబోర్డు.	
	Steel or Iron తోను, Woodతోను furniture (Dust Bins) వేరు వేరుగా వేర్లు యివ్వవలెను	
3	యునుపెట్టె (2'—6" X 1'—6") (విస్తైజు).	20—00
4	గోడ గడియారం.	20—00
5	చెత్తబుట్లు (డస్ట్‌బిన్స్).	20—00
6	8'—6" గం పంపు సెట్లకు స్పేరు పార్టు ఎ.	10—00

ఎఫ్ ఒ. ఆర్. విడవలూరు గ్రామమునకు పంపి చేయవలెను.

విడవలూరు, 29-1-65. } టి. సీతారామయ్య ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆదర్శ అధ్యాపకుడు

కందుకూరి రామభద్ర రావు షష్టిపూర్తి ఉత్సవం

విజయవాడ, జనవరి 31

"శ్రీ కందుకూరి రామభద్రరావుగారు సజ్జనుడు, ధర్మనిష్ఠాగరిష్ఠుడు, దేశభక్తుడు, ఆదర్శ ఉపాధ్యాయుడు, కవి, కవి పోషకులు, విద్యాదాత" అని పలువురు ప్రముఖులు శ్రీ కందుకూరి రామభద్రరావుగారిని ఈ రోజు ఉదయం సూర్యారావుపేటలో మాంటిసరి శిశు విద్యాలయాలలో జరిగిన శ్రీ రామభద్రరావు గారి షష్టిపూర్తి ఉత్సవ సభలో ప్రశంసించారు. అధ్యక్ష స్థానాన్ని నిండుగా అలంకరించియున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారు సభకు నిండుతనాన్ని చేకూర్చుటమే కాక సభను బ్రహ్మ సభగా రూపొందించారు అని వక్తల శ్రోతల ప్రశంసాపాత్రతను పొందారు.

శ్రీ బ్రహ్మయ్య సభాస్థలికి చేరగానే మాంటిసరి శిశు విద్యాలయ బాలబాలికల నృత్యాభినయాలతో గానంచేస్తూ స్వాగత మిచ్చారు.

టీచర్లు గిల్డు అధ్యక్షులు శ్రీ మోచర్ల సూర్యనారాయణమూర్తిగారు స్వాగత వచనములు పలికి కార్యక్రమం వివరించారు. టీచర్లు గిల్డు తరఫున కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామయ్యగార్లు స్వాగతపత్రం సమర్పించారు. ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టు తరఫున శ్రీ ఏడిద కామేశ్వరరావుగారు సన్మానపత్రాన్ని సమర్పించి నూతన వస్త్రములతో సత్కరించారు. మా. టిసిరి విద్యాలయం తరఫున ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మగారు సన్మానపత్రం సమర్పించి శ్రీరామభద్రరావుగారి సతిమణికి పట్టు చీరె రవిక పసుపు కుంకుమ, ఇచ్చి సత్కరించారు. బాలభారతి తరఫున కుమారి విజయశ్రీ స్వాగతపత్రం సమర్పించింది. శ్రీ బండారుకనక లింగేశ్వరరావు శ్రీ శ్రీనివాస విగ్రహం బహూకరించారు.

శ్రీ బ్రహ్మయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఉపాధ్యాయునికి సన్మానం జరగటం అరుదు. వారు రాజకీయంగా అంతగా రాజకీయాలలో ప్రకాశించకపోయినా, వారి ప్రతిభ రాష్ట్రపతి రాధాకృష్ణ మధ్యాహ్న మార్తాండుని వలె ప్రకాశిస్తున్నారు. ఎంతటి పెద్ద ఉద్యోగంపొందినవారినైనా తన విద్యార్థిగా చెప్పుకోగల ఘనత ఒక ఉపాధ్యాయునికే. శ్రీరామభద్రరావు ఆదర్శ ఉపాధ్యాయులుగా జీవితం గడిపారని వారు ఉద్యోగ విరమణ చేస్తున్న సమయంలో సింగరి, కాటూరి, కోలవెన్ను రామకోటేశ్వరరావు ప్రభృతులు ప్రశంసించగా విన్నాను. రామభద్రరావు ప్రేమమూర్తి. ఏవి సాధించలేకపోయానని జీవితం విఫలమైనట్లు వారు భావిస్తున్నట్లు కన్పిస్తున్నది. కాని ఈ 60 సంవత్సరములలో వారెంతో ఘనమైన సేవకావలసిన కార్యసాధన చేశారు. ఇదంతా వారికి శిక్షించిన జీవితంలోను, వచ్చే జన్మలోను తోడ్పడి ఇంకా లోక హితమయిన సేవ చేయించునుగాక అని ప్రార్థించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఆలిండియా రేడియో వంజాబ్ స్టేషను డైరెక్టరు శ్రీ డి. సేన్‌గుప్త మొదలు అనేకులు సందేశాలను పంపారు. మాజీమంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు శ్రీ బ్రహ్మయ్యగారి ద్వారా తమ అభినందనలు అందజేసారు.

మహాకవి శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి ఆశీర్వచనంతో సభా కార్యక్రమం ప్రారంభమయింది.

ప్రత్యేకాస్థానంపై కవిసామ్రాట్ 'కళాప్రపూర్ణ' విశ్వనాథ సత్యనారాయణ గారు వేదిక నలంకరించి, శ్రీ రామభద్రరావు సుకవికాక కవి పోషకుడని మధురమూర్తి అని అభి వర్ణించారు. శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి శ్రీరామభద్రరావు గొప్ప సౌందర్యోపాసకుడు అన్నారు. శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు పేరులోనే పెన్నిధి ఉన్నది. రామభద్రునకు ఎవరి పట్ల కోంలేదు. వారి' నివేదనము' ఒక శతక రత్నము అన్నారు.

శ్రీ బి. వి. నరసింహారావుగారు రామభద్రరావుగారు కవేకాక నటుడని ప్రకటించి 1936లో తన భుజం చరచటంతో తనలో ఒక నూతన నటనాభినయ శక్తి ప్రవేశించిందన్నారు.

వింజమూరి శివరామారావుగారు గోదావరినది శ్రీరామభద్రరావుతో కవిత్వాన్ని కరిగించిందన్నారు. రామభద్రరావుగారి సతిమణి పార్వతి అని అన్నపూర్ణ అని ప్రశంసించారు. శ్రీ రాచకొండ నరసింహమూర్తిగారు తల్లితండ్రులపట్ల శ్రద్ధాభక్తులు వున్న పురుష సంతానం, దేవీ శబ్దనామలుగ అర్థతగల స్త్రీ సంతానం గలిగిన అదృష్ట దంపతులు వారుభయులు అన్నారు.

శ్రీయుతులు వేమూరు వెంకటప్పయ్య శాస్త్రి, మారెళ్ల సుబ్బారావు, దేవరకొండ విష్ణు కృష్ణ శర్మగారలు ప్రసంగం చేసిన తరువాత శ్రీ వి. రాములు గురువూజచేసి నూతన వస్త్రములు బహూకరించారు.

శ్రీరామభద్రరావుగారు తమ సమాధానంలో "మట్టి ముద్దల మహనీయులుగ తయారు చేసిన మహాత్మాగాంధి జీవించిన కాలంలో జన్మించి వారు నియమించిన బాటలో సత్యాగ్రహంలో పాల్గొన్నాం. ఎన్నో కలలు కన్నాను. కాని నిర్దుష్టమైన ఏ మార్గాన్ని నిశ్చయించుకోలేక పోవటంవల్ల నాలుగురెక్కలుగల ఒక పోష్టుట్రేంద అలాగే నిలబడి పోయాను. కాని ఏమీ సాధించలేకపోయాను. కాని ఒకకొత్త జమీని సంపాదించుకున్నాననే సంతృప్తి ఈనాడు కలిగింది.

అది ఇందరి ప్రేమాదరములతో చెలసిన అమూల్య సంపద అన్నారు. పిల్లలు చెంగు చెంగున గెంతటము చూస్తే నాకొక సరదా.

శ్రీ ఎస్. పి. జగన్నాథాచార్యులు, శ్రీమతి శ్రీరంగం గోపాలరత్నంగారలు శ్రీరామభద్రరావుగారు రచించిన కొన్ని గేయాలు మృదు మధురంగా గానంచేశారు. శ్రీ ఏడిద కామేశ్వరరావుగారు వందన సమర్పణం చేశారు.

రాజధాని వార్తలు

ఉబేదా బేగంకు శాసనమండలి సభ్యత్వం

హైదరాబాద్, జనవరి 30 : శ్రీ ఎం. జ ఫర్ స్థానంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి శ్రీమతి ఉబేదా బీగమ్‌ను రాష్ట్ర గవర్నర్ నామినేట్ చేశారు.

* * *

హైదరాబాద్, జనవరి 30—ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం నిర్బంధితులైన వారి విషయాన్ని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. డి. కృష్ణారావు అధ్యక్షతను రాష్ట్ర ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది.

ఈ సంఘంలో రాష్ట్ర హైకోర్టురిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి, హైకోర్టులోప్రభుత్వ న్యాయవాది శ్రీ పి.రామచంద్రారెడ్డి సభ్యులు.

* * *

హైదరాబాద్, జనవరి 30 : ఈ క్రింది నియోజక వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు జరిగే ఉప ఎన్నికలకు పోలింగ్ ఈ క్రింది సూచించిన తేదీలలో ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 5 గంటల మధ్య జరుగుతుంది.

దోన్ నియోజక వర్గం— ఫిబ్రవరి 14వ తేదీ ఆదివారం.

అమలాపురం నియోజకవర్గం—ఫిబ్రవరి 16వ తేదీ మంగళవారం.

—:o:—

పశ్చిమ గోదావరి మార్కెటింగ్ ఫెడరేషన్

అధ్యక్షులుగా శ్రీ కొమ్మారెడ్డి ఎన్నిక

ఏలూరు, జనవరి 31: పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఉపాధ్యక్షులుగా శ్రీ వట్టివెంకటరంగ పార్థసారథి, కోశాధికారిగా శ్రీ మాగంటి రాఘవేంద్రరావు, డైరెక్టర్లుగా శ్రీయుతులు జివ్వాది లక్ష్మయ్యనాయుడు, దాట్ల బలరామరాజు (ఎం. పి.) ముళ్లపూడి కృష్ణారావు, ఎం. సోమేశ్వరరావు, దాసరి సూర్యనారాయణమూర్తి, నడింపలి విశ్వనాథరాజు గారు ఎన్నికైనారు.

23 వ తేదీన జరిగిన ఈ సంఘ సమావేశంలో ఎన్నికల నిర్వహణకు గాను సర్వసభ్య సమావేశానికి తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఏ.) గారిని ఎన్నుకున్నారు.

కొత్త అధ్యక్షుని ఎన్నికకుముందు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు ప్రసంగిస్తూ రైతులు రెండవపంటకు అవసరమైన ఎరువుల నిల్వలు పొందడానికి అనుగుగా సొసైటీల వారు ఎరువుల విక్రయం సామ్యంగు ఆలస్యం లేకుండా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎరువుల సక్రమంగా అందేటట్లు చూడగలనని వాగ్దానం చేశారు. కొందరు సభ్యులు మాట్లాడుతూ పాత డైరెక్టర్ల బోర్డు గత మూడు ఏళ్లుగా చేసిన సేవను ప్రశంసించారు.

స్వర్ణకారుల అప్పుల మంజూరులో మార్పు

కృష్ణాజిల్లా స్వర్ణకారుల సభ సూచనలు

విజయవాడ, జనవరి 31 : స్వర్ణకారుల పునరావాసానికి అప్పులు మంజూరు జిల్లా పరిషత్తులద్వారా జరిపించాలనే విధానం ఉపయోగకరంగా లేదని, జిల్లా కలెక్టరు అధ్యక్షతను ఒక స్వర్ణకార ప్రతినిధి, పారిశ్రామిక—వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు సభ్యులుగా వుండే ప్రత్యేక సంఘం ఆధ్వర్యాన పరిశ్రమలశాఖద్వారా ఈ అప్పుల మంజూరు ఏర్పాటు సముచితం కాగలదని కృష్ణాజిల్లా స్వర్ణకార సమ్మేలన్ ద్వితీయ మహాసభవారు ప్రభుత్వానికి సూచించారు.

గన్నవరం తాలూకా కపిలేశ్వరపురంలో ఈనెల 24 న ఈ సభ జరిగింది. జిల్లా అధ్యక్షులు శ్రీ చోడవరపు రాఘవాచారిగారు అధ్యక్షతవహించారు. శ్రీ కాకాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఏ) గారు ఈ సభలో ప్రసంగిస్తూ స్వర్ణకారులకు సర్వవిధాలా సహాయం చేయగలనని వాగ్దానం చేశారు. అఖిల భారత స్వర్ణకార సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. వీరాచారి, రాష్ట్ర సమ్మేలన్ అధ్యక్షులు శ్రీ ఆరాధ్యుల అప్పారావు, కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. శేఖర్ ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. శేఖర్ అధ్యక్షతన జిల్లాకు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఆప్రసంసంఘాధ్యక్షులు శ్రీ బంగారు సత్యనారాయణగారి వందనాలతో సభ ముగిసింది.

కృష్ణాజిల్లా స్వర్ణకార సమ్మేలన్ నూతన కార్యవర్గం సభ్యులు :—

శ్రీయుతులు చోడవరపు రాఘవాచారి (అధ్యక్షులు), బంగారు సత్యనారాయణ, కొణికి సత్యనారాయణ(ఉపాధ్యక్షులు), వెరిచర్ల విశ్వనాథాచారి (కోశాధికారి), సాతవల్లి చంద్రశేఖరరావుగారు (ప్రధాన కార్యదర్శి), దనాల కోట లక్ష్మణాచారిగారు, మురికిపూడి సూర్యకోటేశ్వరరావు (కార్యదర్శులు).

సభవారు ఆమోదించిన తీర్మానాల వివరాలు ఇవి :—

కేంద్ర ప్రభుత్వమువారు ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాసముక్రింద కేటాయించిన డబ్బునుండి చిన్న చరాబులు, రిపైనర్ల పునరావాసమునకు ఏవిధంగాను సొమ్మును కేటాయించరాదు. అఖిల భారత స్వర్ణకార సంఘము వారు స్వర్ణ నియంత్రణలకు ప్రవేశపెట్టిన సవరణలలో లోక్‌సభవారు కొన్నిటిని ఆమోదించినందుకు యీ సభవారు ధన్యవాదాలర్పిస్తూ మిగతా సవరణలుకూడ ఆమోదించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

నిర్బంధముగా 40 సంవత్సరములలోపు వయస్సుగల ప్రతి స్వర్ణకారునికి ప్రభుత్వ పరిశ్రమలలోగాని, లేక ప్రైవేటు పరిశ్రమలలోగాని నెలకు రు. 60—లు స్టైపెండుపై ఆరు మాసములు ట్రయినింగు యిచ్చి తరువాత వారిని పర్మనెంటు వర్కరుగా నెలకు కనీసము రు. 150—లు వేతనము మీద నియమించాలి.

స్వర్ణకార సర్టిఫికేటు సవినీకరణ(రెన్యూలు) చేసుకొనుటకు రు. 1—కి బదులు రు. 0—10 పైసలు రుసుమును మాత్రము పెటాలి.

ఆర్థికంగా వెనుకబడిన హరిజన, గిరిజన పిల్లలకు స్కాలర్‌షిప్పులు యిస్తున్నరీతిగా స్వర్ణకారుల పిల్లలకుగూడ అవి యివ్వాలి.

ఆంధ్రప్రభుత్వమువారు స్వర్ణకారులకు పునరావాసముక్రింద యిచ్చిన సౌలభ్యాలన్నింటిని క్రిందిశాఖలకు, స్వర్ణకార సమ్మేళన అనుబంధ సంఘాలకు వెంటనే పంపించాలి.

నిరుద్యోగులైన స్వర్ణకారుల ఇంటి పన్నులు రద్దుచేయుటకు నిర్బంధమైన ఉత్తరువులను పురపాలిక సంఘాలకు, పంచాయతీలకు సత్వరమే పంపించాలి.

కేంద్ర ప్రభుత్వమువారు నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాసముక్రింద రాష్ట్రము నకు యిచ్చిన మొత్తములో సగం వ్యక్తిగత హామీపైన వ్యక్తిగత అప్పుల క్రిందనూ, మిగతా పైకము పీరికై ఏర్పడిన సహకార సంఘములక్రిందనూ కేటాయించాలి.

వ్యక్తిగత హామీపైన వ్యక్తిగతంగా యిచ్చు అప్పులు కుటుంబపరంగా గాక వ్యక్తిపరంగా రు. 3000—లు నుండి రు. 5000—లు వరకు దీర్ఘకాలిక వాయిదాలలో చెల్లించు ఋణముగా, నామమాత్రపు వడ్డీతో యివ్వాలి.

వ్యక్తిగత హామీపైన వ్యక్తిగతంగా యిచ్చు అప్పులు రు. 3000—లుకు తక్కువగు పక్షమున అప్పు తీసుకొను స్వర్ణకారుడు తన బంగారువృత్తిని సాగించుకొను అవకాశమునుకూడ కల్పించాలి.

సొసైటీపరంగా అందులోని సభ్యులకు యిచ్చు అప్పులు, ఖాదీబోర్డు వారు యిచ్చు ప్రకారము మంజూరు చేయాలి.

నిరుద్యోగులైన స్వర్ణకారులు నిర్వహించు సహకార పారిశ్రామిక సంస్థలకు ముడిపదార్థములు చాలినంతగాను, యోలంటి జాన్యము లేకుండను సరఫరా చేయాలి. ప్రాథమికదశలో వుండు వీరి సొసైటీలకు ప్రభుత్వమువా రిచ్చు సాంకేతిక సహాయం ఉచితంగా ప్రభుత్వపు ఖర్చుతో యివ్వాలి. మానేజరియల్ గ్రాంటు కూడ మంజూరు చేయాలి.

—:o:—

రైల్వే అంతర్ మండల హాకీ పోటీ

మద్రాస్, జనవరి 30 : ఐ. సి. ఎఫ్. సెరంబూర్ హాకీ జట్టు, ఈశాన్య రైల్వే (గొరఖ్‌పూర్) జట్టును 2—0 గోలుతో వోడించింది.

సమగ్ర అభివృద్ధి పథకాలు

మహబూబ్ నగర్ జిల్లాలో కేంద్రంద్వారా అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 30: ఇతోధిక అభివృద్ధికి నమూనా పథకాలు అమలు జరిపే అయిదు రాష్ట్రాలలోనూ ఆంధ్ర ప్రదేశ్ ఒకటిగా కేంద్ర ప్రభుత్వం, ప్రణాళికా సంఘంవారు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురించి ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ తర్లోక్‌సింగ్ నేడిచ్చట రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో సమాలోచనలు జరిపారు.

చీఫ్ సెక్రటరీ శ్రీ వి. ఎస్. అనంతరామన్ ప్రణాళిక కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త, తదితర సీనియర్ అధికారులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఈ చర్చల అనంతరం శ్రీ తర్లోక్‌సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం అమలుకు మహబూబ్‌నగర్ జిల్లాను ముందుగా నిర్ణయించారన్నారు. ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో ప్యాకేజి పథకం అమలు జరుగుతూ ఉంది. ఈ పథకానికి మహబూబ్ నగర్‌లో అమలు జరిగే దానికి కొంత వ్యత్యాసం ఉంది. వ్యవసాయంతోపాటు మిగిలిన రంగాలలో కూడా అభివృద్ధి సాధన ఈ పథక లక్ష్యంగా ఉంది. ప్యాకేజి పథకం మైనర్ ఇరిగేషన్ పథకాల వివరాలు కూడా నేడు చర్చించారు.

శ్రీ తర్లోక్‌సింగ్ నేటి రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

—:o:—

శ్రీకాకుళం జిలాలో స్వతంత్రపార్టీ ప్రచారం

బొబ్బిలి, జనవరి 31 : స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న (ఎం. ఎల్. ఏ) గారు శ్రీ పి. వుండరికాక్షారావుగారితో కలిసి బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, శృంగవరపుకోట ప్రాంతాలలో పర్యటించి పార్టీ ప్రచార సభలు జరిపారు. శ్రీ సి. హెచ్. రంగనాయకులు సభకు అధ్యక్షత వహించారు. గ్రామం— పిర్కా— తాలూకాల స్థాయిలలో పటిష్టమైన పార్టీ సంఘాలు నిర్మిస్తామని కార్యకర్తలకు సలహా ఇచ్చారు. జిల్లా స్వతంత్రపార్టీ ఛాజీయ సభ మార్చి లేదా ఏప్రిల్ నెలలో జరుగుతుందని మాచించారు.

ధాన్యం ఎగుమతి ఏజెంట్లు

కొనుగోలు సదుపాయం కావాలని అభ్యర్థన

తాడేపల్లిగూడెం, జనవరి 31 : ఆహార ధాన్యాల ఎగుమతి వ్యాపారం ఏజెంట్ల సంఘానికి ధాన్యం కొనుగోలు బియ్యం, తదితర ఆహార ధాన్యాల తనిఖీపని అప్పగింత పెట్టాలని ప్రభుత్వ ఆహారధాన్యాల వ్యాపార సంస్థ అధ్యక్షునికి లాడేపల్లిగూడెం వాణిజ్యమండలి వారు విజ్ఞప్తి చేశారు.

ఈనెల 22 వ శ్రీ మున్నా కృష్ణమూర్తిగారి అధ్యక్షతన మండలిలో ఆహారధాన్యాల ఎగుమతి వ్యాపారులసభ జరిగింది.

ఆహారధాన్యాల వ్యాపారం స్వేచ్ఛగా జరిగినప్పుడు ఎగుమతి ఏజెంట్లు అనేవారు దేశంలోని మిగులు—అరుగు ప్రాంతాల టోకు వ్యాపారానికి కీలకంగా వుండేవారని, నిపుణులైన సిబ్బందితో క్వింటాల్‌కు 31 పైసల లాభం తీసుకొని ధాన్యాలు రవాణా (క్లియరెన్సు) చేయించేవారని, ప్రభుత్వం ధాన్యం వ్యాపారానికి నిశ్చయించడంతో వీరు పెద్దగా నష్టపోయి, నిరుద్యోగులైనారని వివరించారు.

ఆహార ధాన్యాల రవాణాకు జోనులపద్ధతి, ప్రభుత్వ జోక్యంవలన ధరలు పెరగడానికి అవకాశమిచ్చిందని, పాటీ వ్యాపారంవల్ల స్వలాభాలకు పర్తకులు ధాన్యాలు విక్రయించేవారు కనక, సరసమైన ధరలకు ప్రజలకు ఆహార ధాన్యాలు అభ్యమయ్యేవని అందువల్ల జోనుల పద్ధతిని వెంటనే రద్దుచేసి, స్వేచ్ఛావాణిజ్యాన్ని పునరుద్ధరించాలని కూడా ఈ సభవారు కోరారు.

ఏలూరు వరద బాధితులపట్ల కేంద్ర బ్యాంకు నిర్లక్ష్యం

తాలూకాభూమి తనఖాబ్యాంకు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసు రాజీనామా

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 31 : ఏలూరు తాలూకా సహకార భూమి తనఖా బ్యాంకును 1933 నుండి 1949 వరకూ కోశాధికారిగానూ, 19.49 నుండి యిప్పటివరకూ అధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడుతూ, ఆ సంస్థలను నిర్వహించిన శ్రీ మాగంటి సీతారామదాసుగారు, ఈ సంవత్సరం పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలవల్ల సంభవించిన రైతుల దుస్థితిపట్ల, కేంద్ర భూమి తనఖా బ్యాంకువారూ, ప్రభుత్వము కనపర్చిన నిర్లక్ష్యవిధానం పట్ల తమ అసమ్మతి సూచకంగా, బ్యాంకు అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. వారు తమ రాజీనామా లేఖలో ఈ క్రింది విషయాలు కూడా ఉదహరించారు.

"1964 సెప్టెంబరు నెలాఖరున సంభవించిన అతివృష్టివలన, ఈ జిల్లాలో అనేక మంది రైతులు తమసంబలు, పశుగ్రాసమైనా మిగలకుండా పూర్తిగా తుడిచిపెట్టుకొని పోవటంవలన విపరీత నష్టమునకు గురియైన విషయం, ప్రభుత్వంతోసహా అందరూ అంగీకరించిన విషయమే. ఆ విధంగా తమ సర్వస్వమూ కోల్పోయిన రైతులను వారు ఈ సంవత్సరము బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలు వసూలు చేయకుండా వాయిదా వేసి, ఆ మొత్తం రాబోయే 5 సంవత్సరాలలో సమ భాగములలో వాయిదాలు వసూలు చేయు పద్ధతిని ప్రభుత్వము తన్నుప్పటికిగా అంగీకరించి ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖా బ్యాంకు వారిని కోరుతూ, మా బడ్జెటు ఎరు తీర్మానించి పంపియున్నాము. ఈ నెల 19వ తేదీన హైదరాబాదులో జరిగిన ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు, లోగడ, రాయలసీమ ప్రాంతంలో అనావృష్టి వలన ఈ విధమైన ప్రమాదమేర్పడినప్పుడు ఆ రైతులవల్ల రావలసిన 5 లక్షల మొత్తమును, ఆ సంవత్సరము వాయిదాలు చెల్లింప సమయము లేకుండా రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర భూమి తనఖా బ్యాంకు, రైతులకు ఎంతో సహాయము చేసి, ఆ మొత్తమును దరిమిలా సంవత్సరములలో వసూలుచేసిన సంగతికూడా కేంద్ర భూమి తనఖా బ్యాంకు దృష్టికి తీసుకునివచ్చి, ఈ సారి ఆ విధంగా చేయవలసిందని ప్రభుత్వాన్ని అర్థించవలసినదనీ, ప్రభుత్వం ఆ విధంగాచేయకపోతే ఈ విధమైన సహాయం కేంద్ర భూమి తనఖా బ్యాంకు తన అగ్రికల్చరల్ స్పెషలిటీ సెక్షన్ నిధినుండిగాని, ప్రాథమిక బ్యాంకుల సాధారణ నిధులనుండిగాని చేయింపవచ్చునని సూచించితిని. కాని కేంద్ర భూమి తనఖా బ్యాంకు వారినుండి తృప్తికరమైన సమాధానము రానందున, కష్టములలో మునిగియున్న రైతులకు ఈ మాత్రము సహాయముకూడ చేయలేని ఈ అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించాను.

సహకార ఉద్యమములో సహకారము లోపమైన ఈ పరిస్థితులలో ఇతరులు ఎవరైనా నా కన్న సమర్థులు పనిచేసి, రైతులను సహాయము చేయగలరనే భావముతోకూడా ఈ పని చేశాను."

పాఠశాల వసతి గృహంలో మైనర్ బాలికపై అత్యాచారం

భీమవరం స్పెషల్ మునిసిపల్ స్కూలు హెడ్‌మాస్టర్, మెటర్నిటీ అసిస్టెంటు అరెస్టు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 30 : భీమవరం స్పెషల్ మునిసిపల్ పాఠశాల హెడ్ మాస్టరుగా పనిచేస్తున్న పిల్లి డేవిడ్ దేవానందాన్ని, ఏలూరులో మున్సిపల్ మెటర్నిటీ అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీమతి గుర్రం హిరియత్‌సింగ్‌ను ఏలూరు పోలీసువారు అరెస్టుచేసి రిమాండుకు పంపారు. వారిపైన ఈ క్రింది నేరాలు మోపించారు.

మొదటి నిందితుడు దేవానందం భీమవరంలో ఒక బాలికా వసతి గృహంలో ఉన్న 5వ ఫారం చదువుతున్న, మైనరు బాలిక నొకర్తను, 1964లో ఎత్తుకొనిపోయి తన ఇంటియందుంచుకొని, ఆమెను భయపెట్టి, తనతో సంగమించేట్లు చేశాడు. అందువల్ల ఆ బాలికకు గర్భమైంది. ఆమెను ఏలూరు తీసికొనివచ్చి, 2వ నిందితురాలి ఇంట్లో ఉంచాడు. రెండవ నిందితురాలు గత డిసెంబర్ 13వ తేదీన, ఒక నాటు ఎరుకల మంత్రసాని సహాయంతో మోటు పద్ధతులపై గర్భస్రావం చేసింది. ఈ గర్భస్రావ ఫలితంగా ఆ బాలిక ప్రమాదస్థితికి లోనై, జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో చేర్చవలసి వచ్చింది. ఆమె ఇంకా ఆస్పత్రిలోనే ఉంది."

—:o:—

గాంధీ వర్ధంతి

విజయవాడ సభలో పెదల జోహార్లు

విజయవాడ, జనవరి 31 : "అణుబాంబు యుగములో మానవాళి మళ్లింగా వర్ధిల్లాలంటే ప్రపంచంలో శాంతి సంరక్షించబడాలంటే గాంధీతత్వ మొక్కటే శరణ్య

చైనా రష్యాల తగాదా శాంతికి ప్రమాదకరం

—జయప్రకాశ్ హెచ్చరిక

పట్నా, జనవరి 31

శాశ్వతప్రపంచ శాంతికి ఆసియా-ఆఫ్రికాలలో రష్యా, చైనా కమ్యూనిస్టుల మధ్యగల తగాదాలేదో పెద్ద ఎత్తున భయానకంగా తయారైందని, త్వరలో ఈ తగాదా నిజంగా యుద్ధంగా మారవచ్చని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడ గాంధి మైదానంలో మృతవీరుల స్మారక దిన సందర్భంగా శాంతి లోజన("శాంతి తిరునాళ్") ఏర్పాటయిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రపంచంలోని ఈ ప్రయోజనసంఘర్షణ సందర్భంలో భారత్ మూడు అతి ముఖ్యమైన, జీవాలు, కలిగించే సమస్యలను ఎదుర్కొంటోంది. ఆ మూడు సమస్యలు నాగాలాండ్, కాశ్మీర్, భారత చైనా సరిహద్దు తగాదా.

"శాంతి, సౌభ్రాతృత్వం, అహింసలకోసం పాటుపడి ఈ లోజనే పరమపదించిన మహాత్మా గాంధీశేలించుండినట్లు దేశంయొక్కవ్యక్తిత్వం జెబ్బతినకుండా ఉండే విధంగా ఈ మూడు రకపు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం అవసరం" అని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ అన్నారు.

అఫ్రికా — ఆసియాలలో అనుబంధాలను పటిష్టంచుకోవడానికి కమ్యూనిస్టు కూటాలైన రష్యా, చైనాలు రెండూ రంగంలో ప్రదర్శనాలు సాగిస్తున్నాయి. అంతర్జాతీయరంగంలో కమ్యూనిజం దాడాపు ఈ రెండు కూటాలకు నిజ స్వప్రయోజనం క్రింద తయారైంది.

పశ్చిమంలాంటి దారోపదేశాలు, అమెరికా తమకుగల వ్యక్తిగతస్వప్రయోజనాలు విషయాలలో గంభీరంగా తయారైయింది.

ఈ పరిస్థితులకు శాంతి ఉద్యమానికి ప్రమాదం వాటిల్లింది. ఈ పరిస్థితులలో శాంతి కాముక దేశాల నాయకత్వం అవసరం పడుతుంది అన్నారు శ్రీ నారాయణ్.

నాగా సమస్య

తర్వాత ఆయన నాగాలాండ్ శాంతి పరిస్థితిగురించి ప్రస్తావించి నాగాభిమానులో ఎన్నికైన శాసనసభ, కేంద్ర ప్రభుత్వం, నాగ ప్రజలు లా శాంతి సంధాన్ని ఒప్పుకున్నారని శాంతిసంధి ఉద్దేశాలలో నాగాలకున్మాటంకలుగజేయడంలో, శాంతిసంధం కృతకృత్యురాలైందని, శత్రుత్వాన్ని విదనాడడానికి, శాంతియుత పరిష్కారంకు ఇప్పుడు కలుగనేయడానికి శాంతిసంధం ప్రయత్నించిందని అన్నారు.

తరచు తనను అపార్థం చేసుకోజరుగుతున్నానని,నిజానికి తను, శాంతిసంధం చేస్తున్నదల్లా, నాగులకు, వారు ఇతర భారతీయులవలెనే భారతీయులే అనే భావాన్ని కలిగించడానికి పాటుపడడం, వారు కోరుతున్న స్వేచ్ఛ సార్వభౌభావాధిపత్యం అవరణ సాధ్యం కాదని నచ్చ చెప్పడమేనని, ఇప్పుడు ఈ విషయాలను చాలామంది నాగులు అవగాహన చేసుకుంటూరని ఆయన అన్నారు.

కాశ్మీర్ విషయాన్ని పరిష్కరించడానికి ఆచరణ సాధ్యమైన విధానాన్ని అవలంబించాలని ఆయన సూచించారు.

కాశ్మీర్ భారత్‌లో తుదిసారిగా చేరిపోయింది, ఇప్పుడు కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అని— అనే విషయాలలో తనకు ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వమైనప్పటికి, అఖరుకు తన (శ్రీ నారాయణ్) చేత నమపబడే ప్రభుత్వమైనా కాశ్మీరును పాకిస్తాన్‌కు ఇవ్వలేదు. అయితే పాకిస్తాన్‌లో ఏ ప్రభుత్వమైనాసరే తన ప్రజలను కాశ్మీర్ గురించి మరిచి పొమ్మని చెప్పలేదనేదికూడా నిజం, ఈ రాజకీయ ప్రతిష్టంభనే కనుక ఈ రెండు ఇరుగుపొరుగు దేశాలమధ్య లేకపోయినట్లయితే, ఈ రెండు దేశాలు కలిసి సమైక్యంగా చైనాను ఎదిరించేవి. కనుక ఈ ప్రతిష్టంభనను పరిష్కరించాలన్నారు శ్రీ నారాయణ్.



ఉగాండా వ్యాయిశాఖామంత్రి శ్రీ ఎ. జె. ఒడ్వాంగర్ ఈ నెల 26వ తేదీన న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నప్పటి ఫొటో

షష్టిపూర్తి ఉత్సవ సందర్భంగా భారత్ నేపాల్ సంబంధాలు

శ్రీ కూర్మయ్యకు ఘనసన్మానం

సభాధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య చే 'దీనబాంధవ' బిరుద ప్రదానం

నేపాల్ విదేశాంగ మంత్రి ఆకాంక్ష

విజయవాడ, జనవరి 31—

ఆంధ్ర దేశంలో హరిజన హాస్టళ్ళ నిర్మాత, దేశభక్తుడు, హరిజన నాయకుడు, మాజీ మంత్రి అయిన శ్రీ వేముల కూర్మయ్యగారి షష్టిపూర్తి సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష స్థానం నుండి వారికి 'దీన బాంధవుడు' అనే బిరుదమును ప్రసాదించారు.

కీర్తిశేషులు మహాత్మాగాంధీ, మదన మోహన మాలవ్యా, దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు, అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు గారలు వారి జీవితాన్ని తీర్చిదిద్దారని ఉదాటించారు.

శ్రీ కూర్మయ్య, వారి పతిమణి శ్యామలాంబ గార్లను వారి గృహమునుండి ఆంధ్ర రత్న భవనములోని శ్రీ భావన్నారాయణ పోలుకు జీవుకారులో ఊరేగించారు. కర్పూరహారతులు చేస్తూ, బాజాలు దప్పుళు వాయించుకుంటూ జీవుకుముందు చర్మకార సోదరులు ఊరేగింపులో పదిచారు. హరిజన హాస్టళ్ల బాలబాలికలు జారుబుతీర్చి ఊరేగింపులో జై జై నినాదాలు చేసుకుంటూ నడిచారు. సన్మానసంఘ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు గారితోపాటు సన్మానసంఘ సభ్యులు, పుర ప్రముఖులు అనేకులుఊరేగింపులోపాల్గొన్నారు.

అనేకులు సూతన వస్త్రాలు, సన్మానపత్రాలు సమర్పించారు. ఇద్దరు అభిమానులు వెరియొక రు. 116 లు విలువచేయు 5 రూపాయల దండలను సమర్పించారు.

ఈ షష్టిపూర్తి ఉత్సవం జయప్రదం కావాలని శ్రీ కూర్మయ్యగారు బహుముఖమైన సేవ చేశారని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు ప్రకటిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్, కాంగ్రెసు అధ్యక్షులు కామరాజనాడారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, మైసూరురాష్ట్ర గవర్నరు, ముఖ్యమంత్రి, పశ్చిమబెంగాలు ముఖ్యమంత్రి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, కేంద్ర మంత్రులు నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, సత్యనారాయణసింహ, రాంసుభాగ్‌సింగ్, బి. ఎస్. మూర్తి, కె. ఎల్. రావు, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కేంద్ర మంత్రిణి శ్రీమతి సుశీలానాయర్, సి. సుబ్రహ్మణ్యం, రాజస్థాన్ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రులు జగ్‌జీవన్‌రామ్, బి. గోపాలరెడ్డి, శ్రీ జె. శివణ్ణముఖం, ఆంధ్రప్రదేశ్ మంత్రులు ఎం. ఆర్. అప్పారావు, ఎం. ఎల్. లక్ష్మీనరసయ్య, ఎన్. రామచంద్రారెడ్డి, గురుమూర్తి, శ్రీమతి సదాలక్ష్మి, మద్రాసు మేయరు మొదలగు ప్రముఖ శెలంధరన్లు, ఆశీస్సులు పంపారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు యీ శుభాకాంక్ష పాటాన్ని చదివి వినిపించారు.

ఈ షష్టిపూర్తి ఉత్సవంలో ప్రదర్శించిన సంచికను ఆవిష్కరించారు.

"నేపాల్ విదేశాంగ మంత్రి ఆకాంక్ష

హైద్రాబాద్, జనవరి31: 'భారత్ నేపాల్ దేశాలు భౌగోళికంగా, చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా సంబంధం కల దేశాలు. ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయే కాని తరుగవు" అని నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తి నిధి బిస్తే ఇక్కడ అన్నారు.

ఢిల్లీనుంచి నేటి ఉదయమే ఒక్క రోజు పర్యటనకుగాను శ్రీ కీర్తినిధి ఇక్కడకు వచ్చారు. ఉభయ దేశాల స్నేహం ఇంతవరకు పెంపొందిందనీ, ఇంకా పెంపొందగలదని అన్నారాయన. ఢిల్లీలో ప్రధాని శ్రీ శాస్త్రితో సంభాషణ చర్చలు జరిపి వచ్చిన శ్రీ బిస్తే వాటిపట్ల తన సంతృప్తిని వెలిబుచ్చారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులకు ఇంకా హెచ్చు అధికారాలు

పదేశ్ అధ్యక్షుల మండలి అభ్యర్థన

ద్వంద్వ పరిపాలన స్వస్తికి సూచనలు

నెల్లూరు, జనవరి 30: జిల్లా పరిషత్తుల గత అలుదేళ్లుగా గడించిన అనుభవం దృష్ట్యా జిల్లా స్థాయిలో ద్వంద్వ నాయకత్వానికి స్వస్తి చెప్పాలని, స్థాయీ సంఘాలన్నింటికి జిల్లా కలెక్టరు కాక, పరిషత్తు చెయిర్మన్‌లను అధ్యక్షులుగా నిర్వాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తుల అధ్యక్షుల మండలి వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు అధ్యక్షులను కార్యనిర్వాహణాధికారులుగా చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తు అధ్యక్షుల మండలి ప్రప్రథమంగా ఇక్కడ ఏర్పడింది. నెల్లూరు పరిషత్తు ఆఫీసులో జనవరి 26వ తేదీన ప్రథమ సమావేశం జరిగింది. నెల్లూరు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర రెడ్డి ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డిగారు కూడా హాజరైనారు. ఈ మండలి అధ్యక్షులుగా శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ఎన్నికైనారు. మండలిని రిజిస్టరు చేయించడానికి, మార్చిలోగా సర్వ సభ్య సమావేశం జరిపించి, ఇతర కార్య కర్తలను ఎన్నిక చేయించడానికి వారికి అధికార మిచ్చారు.

జిల్లా పరిషత్తుల అధ్యక్షులు నిరుత్సాహంగా కొనసాగించే చర్యలను డెమీ అధికార లేఖల ద్వారా పరిషత్తు కార్యదర్శి ప్రభుత్వానికి తెలియ జేయాలని ఈ మండలి వారు అటు తీసుకున్న నిర్ణయాలను తెలియ జేశారు.

పంచాయితీలకు లేదా పంచాయితీ సమితులకు ప్రభుత్వం చేసే కేటాయింపులు జిల్లా పరిషత్తు అధ్యక్షులతో సంప్రతించి చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వానికి లేదా వివిధ శాఖల అధికారులకు, పరిషత్తు అధికారులకు మధ్య జరిగే ఏకోత్తర ప్రత్యుత్తరాలైనా జిల్లా పరిషత్తు అధ్యక్షుని ద్వారా మాత్రమే జరగాలని కూడా కోరారు.

జిల్లా రోడ్డు రవాణా సంఘంలో జిల్లా పరిషత్తు చెయిర్మన్‌కు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఎక్స్— ఆఫీషియో సభ్యులుగా చేయాలని; జిల్లాలోని దేవాలయాల సంఘాలలో జిల్లా పరిషత్తు సభ్యులను కూడ నియమించాలని, పరిషత్తులకు జరిగే ఉద్యోగుల నియామకాలు, బేటాయింపులు, ట్రాన్స్‌ఫరు చెయిర్మన్‌తో సంప్రతించి చేయాలని, ఇప్పుడున్న నిబంధనలను బట్టి తంగా అమలు జరపాలని, జిల్లా పంచాయితీ ఆఫీసరు, వ్యవసాయాధికారి, పశువైద్యాధికారి, సహకార సంఘాల డివ్యూటీ రిజిస్ట్రార్లను జిల్లా పరిషత్తు డివ్యూటీ కార్యకార్యదర్శులుగా నియమించాలని, షెడ్యూలు తెగల ఆఫీసరును జిల్లా పరిషత్తు కు ట్రాన్స్‌ఫర్ చేయాలని, హరిజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో ఆలస్యాల నివారణకుగాను సాంఘిక సంక్షేమాధికారిని భూముల స్వాధీనపు అధికారిగా నియమించాలని, ప్రజలు విరాళాలుగా ఇవ్వవలసిన సొమ్మును అవసరమైతే తగ్గించే అధికారాన్ని జిల్లా కలెక్టరుకు గాక, జిల్లా పరిషత్తు అధ్యక్షునికి ఇవ్వాలని, జిల్లా పరిషత్తులు— పంచాయితీ సమితులలో పని చేసే ఉద్యోగులతో పంచాయితీ రాజ్ ఉద్యోగ బృందాల ఏర్పాటుకు ప్రభుత్వం త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఈ మండలివారు విజ్ఞప్తి చేశారు.

—:o:—

డాక్టర్ నార్లికర్

భారత్‌లో అయిదువారాల పర్యటన నేడే రాక

న్యూఢిల్లీ, జనవరి 31 : గురుత్వాకర్షణ శక్తిలో ఇటీవల కొత్త సిద్ధాంతం కనుగొన్న కేంబ్రిడ్జి కింగ్స్ కళాశాలలోని భారతీయ గణిత శాస్త్రవేత్త డాక్టర్ జె. వి. నార్లికర్ భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి ఆహ్వానంపై అయిదు వారాల పర్యటన నిమిత్తం నేడు భారత్ వస్తున్నారు.

ఆయన ఢిల్లీ, అహ్మదాబాద్, బొంబాయి, హైదరాబాద్, బెంగుళూరు, మద్రాసు, కలకత్తా, బనారస్, అలీఘర్‌లలో జరిగే గోష్ఠులలో పాల్గొంటారు. ఉపన్యాసాలు ఇస్తారు.

ఈ ఏడాది రిపబ్లిక్ దినోత్సవంనాడు డాక్టర్ నార్లికర్‌కు పద్మభూషణ అవార్డు ఇవ్వబడింది.

కేరళ ఎన్నికలలో నాయకుల వెనుకంజ?

ట్రివేండ్రం, జనవరి 31 : కేరళ ఎన్నికలు జరగవలసిన్నప్పటికి అన్ని వర్గాల ప్రముఖ నాయకులలోను ఓటరులువేస్తోన్న ఉత్సాహం కాస్తా చల్లారిపోతోందని కొందరు వెనుకంజ వేస్తున్నారని భావించబడుతోంది.

బహుశా ఎన్నికల తర్వాత అన్ని రకాల వ్యతిరేక ధృవాల పార్టీల కారణంగా తిరిగి కేంద్ర పాలనే పాత కథ రావచ్చుననే ఆలోచనయే పిరి నిష్క్రమణానికి కారణమవుతోందేమో.

మితవాద కమ్యూనిస్టుల ప్రధాన కార్యదర్శి శ్రీ అచ్యతమేనన్ ఇటీవల కమ్యూనిస్టు మంత్రి వర్గంలో ఒక మంత్రిగా ఉన్నారు. ఆయన ఇప్పుడు పోటీ చేయదలచుకోలేదు. అలాగే ఎస్. ఎస్. పి. వైస్ చైర్మన్ శ్రీధరన్ కూడా. ఎస్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ పి. విశ్వంభరన్ కూడా వెనుకంజ వేశారు.

కాంగ్రెసుపార్టీ విషయం చూస్తే శ్రీయుతులు కె. ఎం. చాండీ, పి. సి. చరియన్‌లు గోదాలోకి దిగడానికి యిష్టంగాలేరు. మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాధవన్ నాయర్ కూడా పోటీ ఉద్దేశం మానుకున్నారు.

ఒకప్పుడు కాంగ్రెసు ముఖ్యమంత్రిగా ఉండే శ్రీగోవిందమేనన్ అధిష్ఠాన వర్గం కాదూ, కూడదూ అంటే తప్ప ఎన్నికల బరిలో నిల్చనన్నట్లు వార్త.

పోతే అతివాద కమ్యూనిస్టు వర్గాల నాయకుడు శ్రీ సంబ్రాడిపాద్ మాత్రం — తన అనుయాయుల ఆదేశాల కారణంగా పోటీకి సిద్ధమవుతున్నారని తోస్తోంది.

తనమీద గల ఆరోపణలను ఆంగీకరించినట్లు, అవుతుందేమో అనే భయంతో కాబోలు, పబ్లిక్యులైన మాజీ ముఖ్యమంత్రుల కొడుకు చెందిన శ్రీ శంకరన్ పోటీ చేయనున్నారు. శ్రీ శంకరన్ పోటీలో నించి విరమించుకుంటే స్వాతంత్ర కాంగ్రెస్ చీలికలు చాలా భాగం సమసిపోతాయనే పరిశీలకులు పోలేదుగాని అది సాధ్యంగా తోచడంలేదు

—o—

రిపబ్లికన్ పార్టీ సత్యాగ్రహం

నేటి నుంచి విరమణ

న్యూఢిల్లీ, జనవరి 31 : తమ 12 కోర్కెలను బలపరుస్తూ రిపబ్లికన్‌పార్టీ ఇటీవల ప్రారంభించిన సత్యాగ్రహాన్ని రేపటి నుంచి విరమించాలని ఢిల్లీ రిపబ్లికన్‌పార్టీ కార్యవర్గం నే డిక్కడ జరిపిన అత్యవసర సమావేశంలో నిర్ణయించింది.

పార్టీ ఆందోళనను విరమించినప్పటికీ నిర్బంధంలోవున్న సత్యాగ్రహుల నందరిని విడుదల చేయగలమని ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చేసిన ప్రకటనను పురస్కరించుకొని తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ ప్రతినిధి చెప్పారు.

జానపద నృత్య సంగీత రీతుల పునరుద్ధరణ

ముఖ్యమంత్రి సూచన : హైదరాబాదులో అఖిలభారత సాంస్కృతిక మహాసభ ప్రారంభం

"ఆంధ్రపత్రిక" (ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 31 :

ప్రాచీన జానపద నృత్య సంగీతరీతులను పునరుద్ధరించటం అవసరమనీ, ఇందు నిమిత్తం పరిశోధన, శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేటి ఉదయం ఇక్కడ జూబిలీహాల్‌లో అఖిల భారత సాంస్కృతిక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ సూచించారు.

అయితే ఈ సంస్థలు, ప్రాచీన జానపద నృత్య, సంగీత ప్రదర్శనా రీతులు ప్రాణస్వాస్థ్యం వెడగొట్టకుండా, ఆధునిక పద్ధతులలో వాటిని పునరుద్ధరించాలనికూడా ఆయన అన్నారు.

దేశంలో ఇలాంటి మహాసభ ఏర్పాటు కావటం ఇదే ప్రథమం. కేంద్ర ప్రభుత్వం సాంస్కృతిక వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ శ్రీ ఆర్. ఎం. హజార్నవిస్ అధ్యక్షత వహించారు. సాంస్కృతిక వ్యవహారాల నిమిత్తం విడిగా ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిన ఖ్యాతి దేశం మొత్తం మీద ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌కే దక్కింది.

ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో ఆంధ్రుల చరిత్రను వివరించి, భారతీయ సంస్కృతికి వారు చేసిన సేవను తెలియజేశారు. ఆయన ఇలా అన్నారు: "చరిత్రకు అందినంతవరకూ ఆంధ్ర పౌరాణ్యం, శాతవాహన వంశానికి మూల పురుషుడైన శ్రీముఖునితో క్రీ. పూ. 225 లో ఏర్పడినట్లు తెలుస్తోంది. సంస్కృత భాషా సాహిత్యాలకు ఆంధ్ర పండితులు చేసిన సేవ, వివిధ శాస్త్రాలలో వారు వ్రాసిన గ్రంథాలు ప్రపంచ వ్యాప్తంగా పండితులందరికీ విదితమే. తెలుగు భాషలో ప్రప్రథమమైన మొట్టమొదటి సాహిత్య గ్రంథం క్రీ. శ. 11వ శతాబ్దంలో, అనగా నుమారు వెయ్య సంవత్సరాల క్రితం రచించబడింది. ఆంధ్రప్రదేశ్‌లో కానవచ్చిన బౌద్ధ శిథిలాలు, తదితర పురాతత్వ విశేషాలు, భారతీయ శిల్ప, చిత్ర లేఖనాది లలిత కళలకు ఆంధ్రులు చేసిన గణనీయమైన సేవకు విస్పష్టమైన నిదర్శనాలు వృత్య, సంగీత రంగాలలోకూడా ఆంధ్రులు తమ ప్రజ్ఞా పాటవాలను నిరూపించుకున్నారు. భారతీయ నృత్యంపై ప్రమాణ గ్రంథంగా గణింపదగు క్రీ. శ. 5వ శతాబ్దంనాటి "అభినయ దర్పణం"ను రచించిన నందికేశ్వరుడు ఆంధ్రుడని ప్రతీతి. కర్నాటక సంగీత కృతి కర్తలలో ప్రథమగణ్యుడగు త్యాగరాజు తమిళనాడులో స్థిరపడిన ఆంధ్రుడు. దీనినిబట్టి వివిధ లలిత కళారంగాలలో ఆంధ్రులు చేసిన ముద్ర శాశ్వతమైనదని విదితమవుతోంది.

అందువల్లనే వంద సంవత్సరాల క్రితంవరకూ లలిత కళలలో ప్రావీణ్యం సంపాదించిన కున్న వారెవరైనాసరే తెలుగు భాషను నేర్చి "పదములు పాడు"దంటూ ఒక దట్టిని ఎండి తుడు చేసిన వ్యాఖ్య ఎంతైనా "ఉచితమైనదని చెప్పవలసి ఉంటుంది.

ఆధునిక కాలాన్ని ప్రస్తావించి, సాహిత్య సంగీత నృత్య, లలితకళా అకాడమీలు మూడింటిని ప్రథమంగా ఏర్పాటుచేసిన ఖ్యాతికూడా ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని ముఖ్యమంత్రి అన్నారు. "రవీంద్ర భారతి" అన్న పేరుతో ఒక జాతీయ రంగస్థలాన్ని నిర్మించి కొంత జరిగిందనికూడా తెల్పారు. అంతేకాక, చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికై ఒక పథకం రూపొందించబడిందని, రిజిస్ట్రంలో కళాకారులు, సాంస్కృతిక సంస్థలు నిర్వహించే కార్యకలాపాలను సమన్వయపరిచేందుకు రాష్ట్ర స్థాయిలో సాంస్కృతిక వ్యవహారాలశాఖ నొకటి నెలకొల్పటం జరిగిందనికూడ చెప్పారు ఈ నూతన శాఖను ఉత్తరోత్తరా అభివృద్ధి పరచటం జరుగుతుందని ముఖ్యమంత్రి తెల్పారు.

"నాగరికత, విద్య, సంస్కృతి అన్నవి మూడు మానవుణ్ణి జంతువునుంచి వేరు పరుస్తున్నాయని మన తెలుగు మానవుణ్ణి మానవునిగానే కాక, ఖగచంటునిగా మార్చే సంస్కృతికి మనం తగినంత ప్రాముఖ్యం ఇవ్వటం లేదేమోనని నాభయం విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక, విద్యరంగంలో మనం ఎంత అభివృద్ధి సాధించినా, సాంస్కృతిక విధానానికి అవసరమైన నవజనాత్మక, పరిశోధనా, నదూపాయాలు తగినంతగా కల్పించకపోతే నిజమైన ప్రగతిని సాధించలేమని నానమ్మకం

కొజోవ్ మరణం

మాస్కో, జనవరి 30 : మాజీ సోవియట్ ప్రధాన డిప్యూటీ ప్రధాన మంత్రి శ్రీ ఫ్రోల్ కొజోవ్ చేసిన మరణించినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది. ఈయన వయస్సు 56 సంవత్సరాలు.

చెన్నారెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఆహార ధాన్యాల ధరలు విరంతరంగా పెరుగుతుండటం చేత రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు రెండు రూపాయలు జీతం పెంచవలసి వచ్చిందనీ, మూడు లక్షలకు పైబడి ఉన్న తన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా గత ఏప్రిల్ నెలలో మొదటి దఫా, తిరిగి అక్టోబరు నెలలో రెండవ దఫా భత్యాలు పెంచిందనీ ఆయన అన్నారు. ఈ కరువు భత్యం పెంపుదలవలన ప్రతి సారీ ప్రభుత్వానికి రు 2 70కోట్లు ఖర్చు పెరిగింది. వ్యాపారస్థులే ధరలను అదుపులో ఉంచగలిగితే ఈ భారీ మొత్తాలు పొదుపు చేయగలిగి ఉండే వారమని డా చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ధాన్యాన్ని నిర్ణీత ధరలకు సరఫరా చేయగలమని ప్రభుత్వం తన ఉద్యోగులకు తెలియజేసిందనీ, ధాన్యాన్ని విస్తృతంగా పంపిణీ చేయటానికి నాణ్యత పడిపోతే ఆ పట్టాన్ని భరించటానికి ఉద్యోగుల మధ్య సంఘాల అయ్యే ఖర్చు భరించటానికి ప్రభుత్వం సిద్ధపడిందనీ, వీటికి వారి గెజిటెడ్ ఉద్యోగులు సమ్మతించలేదనీ, మిగతా, డా. చెన్నారెడ్డి, భాధ్యతలు తన మేనకోడలికి వారు వెనుకాడారని అన్నారు

పరిస్థితి అదుపులో పెట్టటానికి కేంద్రమూ రాష్ట్ర ప్రభుత్వాలూ తీసుకొన్న వివిధ చర్యలను ఆయన వివరించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆహార బుండంగా ఏర్పడింది. ధాన్య రవాణాపై పూర్తిగా ఆదుపులుంది. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు 2 లక్షల టన్నుల ధాన్యం రవాణా అవుతుండేది. ఇప్పుడది పూర్తిగా నిలిపివేయబడింది. రాష్ట్రం నుండి జరుగుటకు రైళ్ళమీద జరిగే ధాన్య రవాణా ఆలువా వరే రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తప్పితే జరగటానికి వీలులేదు. రాష్ట్రం నుండి ప్రయాణీకులు, అనధికార, ధాన్యపు గుమతులను అరికట్టేందుకై 21 లక్షల ఖర్చుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు డా. చెన్నారెడ్డి వెల్లడి చేశారు.

నెల్లూరు నుండి ప్యాసింజరు రైళ్ళలో మద్రాసుకు ఎక్కువగా ధాన్యం రవాణా అవుతున్నట్లు తనకు తెలిసిందనీ, ప్రయాణీకులు చిన్న మొత్తాలలో ధాన్యం తీసుకు వెడుతున్నట్లు విని తాను ఆశ్చర్యపోయానని, ఇది చాల పెద్ద పని అనీ ఆయన పేర్కొన్నారు

తమ ఉపన్యాసం ముగిస్తూ ధాన్యపు ధరల స్థిరీకరణకు కొనసాగించేందుకు తోడ్పడవలసిందిగా డా. చెన్నారెడ్డి వ్యాపార వర్గాన్ని కోరారు.

గత అనుభవంవల్ల కంట్రోళ్ళను అమలు పరచటం ఎవరికీ ఇష్టం లేదనీ, కంట్రోళ్ళు ఫలితంగా ధరలు ఎక్కువౌతుందనీ ఆయన తెలియజేశారు.

ప్రభుత్వం చేస్తున్న అనవసరపు ఖర్చు, ద్రవ్యోల్బణము, కోటు విధానమూ, జనాభా పెరుగుదల ఇవన్నీ ప్రస్తుతం దేశంలో దారుణమైన దాటిపోయిన క్లిష్ట పరిస్థితికి కారణమని తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ రామచారి అన్నారు. ఆయన తమ ఉపన్యాసంలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నారు: "వ్యాపారస్థుల 'స్వహాయ నిరాకరణ' వ్యతిరేక విధానాలను పేర్కొనే ముందు అధికారులు తమ పరిధి తెలిసి ప్రవర్తించవలసింది. వ్యాపార వర్గం ధాన్యాన్ని నిలిపివేసిందని అధికారులు నిరూపించలేక పోయారు. గత రెండు సంవత్సరాలుగా ఉన్నారుని అందరూ అనుకుంటారు. అయితే ధరలు ఎందుకు పెరుగుతున్నట్లు ?"

ధాన్య వ్యాపార సమస్యను మొత్తం శ్రీ రామచారి అధికారుల చేతుల, పాలనా పద్ధతుల మీదనుగా తగ్గించి వదిలి ధరల పెరుగుదల తప్పనిసరి, ముఖ్యమైనదా ఎవరని కష్టాలను పరిష్కరించగలరు ఎవరు? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకు గింజలను విపరీతంగా కొని దాచిపెట్టడం "నిల్వలను" పేర్కొంటున్నారని ఆయన అన్నారు.

అంతకు ముందు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణగుప్త సభికులకు ఆహ్వాన వితులకు స్వాగతం చెప్పారు.

సమావేశంలో శాసన సభ్యుడు శ్రీ కె. పీతయ్యగుప్త ప్రసంగించారు.

అహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

అభివృద్ధి సాధనలో హైద్రాబాద్ వెనుకంజ

ఆలపాటి హెచ్చరిక: ప్రభుత్వం ఇచ్చిన మొత్తాల ఖర్చులో కూడ కార్పొరేషన్ జాప్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 31—

అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో హైదరాబాద్ కార్పొరేషన్ బాగా వెనుకబడి వున్నదనీ, ప్రభుత్వం ఇచ్చిన మొత్తాలనయినా వీరు ఖర్చుచేయడం లేదనీ రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నగరపాలక సంఘాన్ని హెచ్చరించారు.

ఓయంజిబారోలో ఏర్పాటు చేసిన వాటర్ బూతులకు మంత్రి నేటి ఉదయం ప్రారంభోత్సవం జరుపుతూ పైవిధంగా చెప్పారు. ప్రముఖ రచయిత, శ్రీ కొసరిబుల్ దీనిని ప్రారంభించారు. దీని ఖర్చు రు. 5 వేలు.

సర్వాటి మేయరు శ్రీ కె. వెంకయ్య అధ్యక్షతవహించారు.

ఆలపాటి మాట్లాడుతూ ఇలా అన్నారు: నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఓల్డ్ సిటీలో అభివృద్ధి బాగా కుంటుపడి ఉన్నదని ఆయన అన్నారు. అందుకు తగిన అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాం.

"ఇటీవలి సంవత్సరాలలో కార్పొరేషన్‌కు ప్రభుత్వం రు. 30 నుంచి రు. 40 లక్షల వరకు ధనాన్ని అడ్వాన్సు చేసింది. కాని ఈ మొత్తాన్ని వీరు ఖర్చు చేయలేకపోయారు. పైగా కార్పొరేషన్‌వారు ఇంకా గ్రాంటును రావాలని కోరుకుంటున్నారు.

"ఖర్చుతక్కువ తగిన రీతిని కార్పొరేషన్ వ్యవహరించి, రాజధానినగర అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసికొనుచుండని, సొంత ఆదాయమార్గాలను కూడా చూసికొనగలదని ఆశిస్తున్నాడు. కార్పొరేషన్ పాదిలిగా ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా ఎదుర్కొంటోంది. ఈ సంస్థతో కార్పొరేషన్ కొరికల జాబితాతో ప్రభుత్వానికి భారం కాకూడదు.

"ఒంటినగరాలలో ఆర్థాయ్ పన్నును రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కాని దీనివల్ల తమకు కలిగే నష్టాన్ని భర్తీ చేయవలసినదని కార్పొరేషన్ కోరుతోంది. ఈ విషయాన్ని కూడ ప్రభుత్వం పరిగణనకు తీసికొని, దీనిని సానుభూతితో పరిశీలిస్

దినఫలం

1-2-1965 సోమవారం

[శకం 1886 మాఘమాసం 12]

మేషం :

(అశ్వి, భర, కృ 1ప)

ఆదాయంమాట యెలాగున్నా వృత్తి వ్యాపారాల్లో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో మాటనావకాశాలు లభిస్తాయి. సాటివారితో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును. అశ్విని నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం :

(కృ 2, 3, 4ప, రోహి, మృ 1, 2ప)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు యిబ్బందిలేకుండా బాగా ఉన్నా రాబలసిన డబ్బుమీద ఆధారపడి మీరు వ్యవహారాలు ప్రారంభించడం మంచిదికాదు. రోహిణీ నక్షత్రజాతకులకు మాత్రం అంత బాగా ఉండకపోవచ్చును.

మిథునం :

(మృ 3, 4ప, ఆర్ద్ర, పున 1, 2, 3ప)

మీరు యిదివరకు యింతో కృషిచేసి ఒకదారికి తెచ్చిన వ్యవహారాల్లో కూడా కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ప్రయాణాలు ఫలించవు. మానసికందోళన కలగుట మామూలు ఉన్నాయి. పునర్వసూ నక్షత్రజాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం :

(పున 4ప, పుష్య, ఆశ్లేష)

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగురు వంతోషకరమైన వార్తలను వింటారు పుణ్యకార్యాలు చేస్తారు. పుష్యమీ నక్షత్రజాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1ప)

వృత్తి వ్యాపారాల్లో అవస్థ మీది, అనుభవం మిరోకరికి కాలం పరిస్థితి యేర్పడుతుంది ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది బంధువులతో భేదాభిప్రాయాలు రావచ్చును ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది పుబ్బానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా ఉండడం మంచిది.

కన్య :

(ఉత్తర 2,3,4 ప, హస్త, చిత్త 1,2ప)

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో జరిపేటి వ్యాపారాల్లో కొంచెం లాభం కనుపిస్తుంది ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేయడానికి అనువైన సమయం మిత్రులకు సహాయం చేస్తారు హస్తానక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండకపోవచ్చును.

తుల :

(చిత్త 3,4 ప, స్వాతి, విశా 1,2,3 ప)

ఆర్థికంగా బాగానే ఉన్నా వృత్తివ్యాపారాల్లో అవాంఛనీయమైన పరిస్థితులు యేర్పడగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. పంతానికి కించి దనారోగ్యం చేయవచ్చును. విశాఖా నక్షత్రజాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం :

(విశాఖ 4ప, అనూ, జ్యే)

వృత్తిలో మీ మంచితనంవల్లనే అవసరమైన శ్రమకు గురికాగలరు. అధికారుల వలన జరగవలసిన పనులు సులువుగా నెరవేరుతాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించవచ్చును. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు :

(మూల, పూష, ఉషా 1 ప)

వ్యాపారంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. భారీయెత్తున చేసే వ్యాపారాల్లో అనుకూల వార్తలను వింటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. మూలానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

మకరం :

(ఉ ప 2,3 4 ప, శ్రవ, ధని 1,2 ప)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశంలేదు. అధికవ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి. శ్రవణ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం :

(ధని 3,4 ప, శత, పూభా 1,2,3 ప)

వృత్తివ్యాపారాల్లో అకస్మాత్తుగా వ్యతిరేక వాతావరణం యేర్పడడంవలన సాహసించి యే పని చేయడానికి వీలులేదు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి వేయడం మంచిది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం :

(పూభా 4 ప, ఉత్తర, రేవ)

వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించడంవలన ఆదాయం పెరగవచ్చును. సాహసముతోకూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. రేవతినక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండకపోవచ్చును.

—మ హీ ష్]

బిహార్ గవర్నరు సర్దార్ స్వర్ణ్‌సింగ్ ఈ నెల 23 న ఢిల్లీలో ఏబ్బాన భవనంలో ఐక్యరాజ్యాల ప్రపంచ ఫెడరేషన్ 19 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

సింహావలోకనం

నాగభూమి శాంతిచర్చలు

శ్రీ ఇంద్రమల్ హోత్రా

నాగభూమి శాంతిచర్చలు ఈనెల 21 వ తేదీన పునఃప్రారంభమై సాయుధచర్యల నిలుపుదల గడువును మార్చి నెల 6 వ తేదీ వరకు పొడిగించాలని ఉభయ ప్రతినిధివర్గాల మధ్య అంగీకారం కుదిరినది.

నాగభూమిలో సాయుధ చర్యల నిలుపుదల, తత్ఫలితంగా ఏర్పడిన ప్రశాంతికి భంగం కలుగనీయరాదనే ప్రధాన సమస్యను ఉభయ ప్రతినిధి వర్గాలు సమగ్రంగా పరిశీలించవలసి ఉన్నది. సాయుధ చర్యల నిలుపుదలను కొన్ని వారాలు లేక కొన్ని నెలలు పొడిగించడమేది సమస్యేకాదు. సాయుధ చర్యల విరమణను సంవత్సరంపాటు ఆ ఏమ్మట కూడా కొనసాగించే అవకాశంతో నిర్ణయం గైకొనడం సముచితం. పదినంవత్సరాలపాటు కొనసాగిన సాయుధ ప్రతిఘటనకు కారణమైన భావోద్వేగాలు శక్తులను కొన్ని నెలల కాలంలోనే పూర్తిగా అధిగమించడం లేక అమూలాగ్రంగా మార్చివేయడమనేది సులభసాధ్యంకాదు.

నాగభూమిలో సాయుధ చర్యల విరమణను నిరవధికంగా పొడిగించడమనేదాని పట్ల కాంగ్రెస్ పార్టీలోని కొన్ని వర్గాలతో సహా పెక్కు రాజకీయవర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తాయనే విషయంలో ఏ మాత్రం సంశయంలేదు. ప్రభుత్వ యంత్రాంగంలోని వారితోసైతం పలువురికి అది సందేహాస్పదంగా తోచుతప్పుడు. ఈ విధేయరి పలెనే ఢిల్లీలోని తమ అధికారసౌధాలనుండి విడివడి నాగభూమికి అత్యంత సమీపంలోనున్న, ఆ ప్రాంత వ్యవహారాలలో మిగిలిన అన్నిప్రాంతాలకన్నా అధికంగా ఆసక్తిగల అస్సామ్‌రాష్ట్రానికి వెళ్లి అక్కడి అభిప్రాయాలను గమనించవలసిందని మాత్రమే వారికి సూచించవలసి ఉన్నది.

నాగభూమి భారత సమాజాలతో అంతర్భాగమనీ, అలాగే కొనసాగితీరవలసిందే అనే విషయంలో అస్సామ్‌రాష్ట్రంలోని వారి పట్టుదల సరిహద్దు వాదనకు తీసిపోదు. అయితే నాగభూమి శాంతి చర్చలు కొనసాగించడంపట్ల తరుచుగా న్యూఢిల్లీలోని వివిధ వర్గాలలో వ్యక్తమవుతున్న అసహనానికి చింతించినవారు పిల్లాంగ్, గౌహాతిలలో కనిపించడమే ఆనందం. తిరుగుబాటు నాయకులతో వివాద పరిష్కారానికి నిర్దిష్టమైన గడువు నిర్ణయించాలనీ, ఆ లోగా పరిష్కారం సాధ్యపడకపోతే, సైనిక చర్యలను పునఃప్రారంభించాలనీ, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి జరుగుతున్నదనే వదంతులు అస్సామ్ ప్రజలకు విస్మయంకలిగిస్తున్నాయి. అటువంటి విధానం వినాశకరమైనదని అస్సామ్‌లోని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు.

శాంతియుత పరిస్థితి కొనసాగడంవల్ల తిరుగుబాటువర్గం బలం పెంచుకోగలుగుతుందనే భయంకన్నా, శాంతి ప్రభావమే బలవత్తరమైనదనే వాదనే మరింత సహేతుకమైనదని నలుపురి అభిప్రాయం. నాగతిరుగుబాటు దారులలోనివారికి ఏంతగానో అవసరమైన విశ్రాంతి లభించడమేకాక, తమకు ఆయుధ సమాయం చేయాలని ఆర్రాటతోఉన్న పాకిస్తాన్ నుండి ఆయుధాలను వారు సముకూర్చుకొని, పునస్సంఘటితులు కావచ్చు. ఈ రకమైన భయాందోళనలు న్యాయమైనవే. అయితే సాయుధచర్యల విరమణను సుదీర్ఘకాలం అమలు జరపడానికి అంగీకరించేలోగానే, వారిని అదుపులో పెట్టడం సాధ్యపడకపోతే. అన్ని విషయాలలోవలెనే నాగ తిరుగుబాటుదారులకు పాకిస్తాన్ సహాయం కూడా సాగుతున్న కొద్దీ తిరుగుతుంటుంది. అదేగాక ఇటీవలి వారాలలో తూర్పు పాకిస్తాన్‌కు నాగభూమి నుండి రాకపోకలు సాగుతున్నట్లు వార్తలేమీ లేవు. పాటంలో పాల్గొంటున్న వ్యక్తికి సుదీర్ఘకాలం శాంతి అంటే కేవలం నిశ్రాంతితోకాక, ఆత్మ పరిశీలనకు కూడా వ్యవధి ఏర్పడుతోంది.

ప్రభుత్వ విధానంపై తీవ్ర విమర్శలు అనుచితం

సుదీర్ఘ కాలంపాటు శాంతిని నెలకొల్పడం వల్ల పూర్తిగా ప్రయోజనం పొందడానికి ఒకవైపున ప్రభుత్వం వాగతిరుగుబాటు నాయకులతో చర్చలు సాగిస్తుండగా, మరో వైపున ఈ విషయంలో ప్రభుత్వ విధానంపై అగ్రహ పూరితమైన విమర్శలు చేయరాదనేది అత్యావశ్యకం. ప్రభుత్వం ప్రదర్శిస్తున్న సహనానికి తగినట్లుగా విమర్శకుల వైఖరి కూడా అవసరం.

ఈ రకమైన విషయాలపై చర్చలకు వాదోపవాదాలకు పార్లమెంటు ప్రధానమైన వేదిక కావడం సహజమే. సహేతుకమైన ఈ సంస్థ కార్యకలాపాలలో జోక్యం కలిగించకోవాలనే ఉద్దేశ్యం ఎవరికీ లేదు. నాగభూమి సమస్యపై తరుచుగా జరిపే చర్చల్లో పార్లమెంటు స్వచ్ఛందంగానే సంయమనాన్ని ప్రదర్శిస్తే, పరిష్కారానికి దోహదం చేయడమే కాగలదు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభం కావడానికి ముందే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యులు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షీలుఆచేలను కలుసుకునే అవకాశం కల్పించడం సంభవమన్న సూచన ఇటీవల వినవస్తున్నది. ఈ నాయకులిద్దరితో సంధానకులు కాంగ్రెస్ సభ్యులు అతిథులను చాలా పరుగు తీయించవచ్చు. వారిద్దరిని వివిధ ప్రతిపక్షాల నాయకులు కూడా కలుసుకునే అవకాశం కల్పించడం మరింత సముచితం కాగలదు.

నాగ భూమి సమస్యపై స్వచ్ఛందంగానే పార్లమెంటు సభ్యులు అలాగే చేయక తప్పదు. శ్రీ అయ్యప్రకాశ్ నారాయన్, కెప్టెన్ మైకేల్ స్కాట్ అప్పుడప్పుడు వివాదాస్పదమైన ప్రకటనలు చేస్తూ పబ్లిసిటీకి శాంతి సంఘం చేసిన కృషి అమూల్యం. శ్రీ చాలిహా కృషి కన్నా అమూల్యమైనది మరొకటి ఉండదేమో. ప్రభుత్వానికి నాగ ప్రతినిధులకు మధ్య చర్చలలో శాంతి సంఘానికి స్థానం లేకుండా చేయాలనే అభిప్రాయం పూర్తిగా అవాస్తవమైనది.

యాజమాన్యం విషయమై అనవసరపు వాగ్వివాదం

నాగ భూమి పరిపాలనపై పర్యవేక్షణా బాధ్యత విశేష వ్యవహారాలశాఖ పరంగా కొనసాగుతుండడం పై పార్లమెంటు గత సమావేశంలో ఉత్పన్నమైన వాగ్వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. సుదీర్ఘ కాలంలో ఈ సమస్య పరిష్కరించే అవకాశం ఉన్నది.

సుదీర్ఘంగా సమగ్ర పరిశీలన జరిపిన అనంతరం ఈ వాగ్వివాదం నిరాధారమనీ, అందువేత నాగభూమి పరిపాలనపై పర్యవేక్షణాధికారాన్ని విశేష వ్యవహారాల శాఖనుంచి దేశీయాంశ మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలన్న అధ్యక్షుని అభ్యర్థన అధ్యక్షుని అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి సలహాదారులు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఈ రకమైన మార్పు జరిగిన గోవా, పుదుచ్చేరిలవలే కాక నాగభూమి భారత సమాజ్యలో అంతర్భాగంగా ఉన్నది. బిహార్, మద్రాస్‌ల విషయంలో వలెనే విదేశీ వ్యవహారాల శాఖ దేశీయాంగశాఖ పర్యవేక్షణ ప్రసక్తే ఉండజాలదు.

స్వతంత్రత విడనాడలేకపోవడమనేది కేంద్ర ప్రభుత్వ లోపం. నాగభూమి కేంద్ర పాలిత ప్రాంతంగా పూర్వం ఉండేది. శ్రీ నెహ్రూయే స్వయంగా తమను పరిపాలించాలని నాగ ప్రజలు స్పష్టంగా కోరారు. అప్పటి ప్రధాని శ్రీ నెహ్రూ విదేశవ్యవహారాల మంత్రిగాకూడా వ్యవహరించిన కారణంగా నాగ పర్వతాలజిల్లా అనే వ్యవహార నామం కలిగి ఉన్న ఆ ప్రాంతం పాలనకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను వినియోగించడం జరిగింది. నాగభూమి ప్రత్యేక రాష్ట్రంగా రెండేళ్ల క్రితం ఆవిర్భవించడంతో పూర్వపు పరిస్థితి గతించింది. అంతే కాకుండా అలవాటైన కారణంగా మాత్రమే నాగభూమిని గురించి, అక్కడి మత్స్య పరిశ్రమ విషయమైనా, తూర్పు పాకిస్తాన్‌కు నాగవిద్రోహులు రాకపోకలను గురించైనా సరే పరోక్ష ప్రతి ప్రశ్నకు, విదేశ వ్యవహారాల శాఖ తన స్థాన మేమంటే సమాధానాలు చెప్పడం పరిపాటి అయినది. ఆ ధోరణి పార్లమెంటు సభ్యులకు చికాకు కలిగించిందంటే అది సహజమే.

హేతువిరుద్ధమైన ఈ పరిస్థితిని లోతుగించి తతిత్తర రాష్ట్రాల విషయంలో వలెనే నాగభూమి విషయంలోకూడా ఆయా కేంద్ర మంత్రిత్వ శాఖలు తమకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలకే సమాధానమివ్వాలని నిర్ణయం గైకొనడం జరిగింది. ఇకపై నాగభూమి శాంతిప్రక్రియకు సంబంధించిన ప్రశ్నలకు శ్రీ నందా, శ్రీ హోతీ, శ్రీ మిశ్రా సమాధానాలు ఇస్తారు. అంతే కాని శ్రీ స్వరణ్ సింగ్, శ్రీమతి లక్ష్మీ మీ.న్, శ్రీ దినేశ్‌సింగ్‌లు సమాధానం చెప్పరు.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

గోదావరిపై రైలు-రోడ్డు వంతెనకు గట్టి ఒత్తిడి

ఢిల్లీకి రాయబారం పంపే ఏర్పాటు: రాజమండ్రి పౌరసభలో సూచనలు

(స్వకీయ విశేషిరి)

రాజమండ్రి, జనవరి 31 : రాష్ట్ర ప్రజల అభిమతానికి అనుగుణంగా గోదావరి నదిమీద రైలు—రోడ్డు వంతెన నిర్మాణం చేయించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక పౌర మహాసభవారు విజ్ఞప్తిచేశారు.

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు (అధ్యక్షులు) శ్రీ హెచ్. వి. ఎస్. శివరామశాస్త్రి గార్లతో ఒక కార్యాచరణ సంఘాన్నికూడా ఈ సభలో ఏర్పాటు చేశారు. మహాసభ తీర్మానాలకు కార్యరూపం కివ్వాలని వీరిని కోరారు.

ఈ నెల 24వ తేదీ సా ంగంటాలం 4 గంటలనుంచి 8 గంటలవరకు శ్రీ సుబ్బరాయన్యా మైదానంలో శ్రీ పుసులూరి కోదండరామయ్యగారి అధ్యక్షతను జరిగిన ఈ మహాసభలో వక్తలు చేసిన ప్రసంగాల కొన్ని వివరాలు ఇవి :

శ్రీ హోతీ శివరామశాస్త్రి : రెండవ రైలు వంతెన—రోడ్డు రహదారి సౌకర్యము ఏర్పాటు ఆవశ్యకత గురించి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులూ ఉభయ గోదావరిజిల్లాల పెద్దలూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రభుత్వం 1 కోటి రూ.లు, తమ వంతుగా ఇస్తున్నారు. 30 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానికీ విషయంలో విజ్ఞప్తి సమర్పించి ఒక నెలయింది. కాని ఫలితం కన్పించలేదు సరిగదా రైలు వంతెన ఉపరిభాగ నిర్మాణానికి మెచ్చుకూడా పిలువబడ్డాయి. అదను దాటితే రోడ్డు రహదారి సౌకర్యం ఏర్పడటం కష్టం. కనుక ఈ ప్రజావసర నిర్మాణం ఏర్పడుటకిప్పుడే తీవ్ర ప్రజాందోళనవసరం.

డాక్టర్ వీరారాయుడు: ఉత్తర—దక్షిణ భారతదేశాలను ఎక్కువ సౌకర్యవంతంగా కలిపేందుకు రోడ్డు వంతెన అవసరం. ఇది జాతీయ సమస్య. జాతీయ సమైక్యతకిది ఎంతో ఉపయోగపడుతుంది. ఇదేదో ప్రాంతీయ వనరంగా గణించి త్రోసివేయడం ధర్మంగాదు. నిర్మాణం సాధించేవరకు నిరవధికంగా ఆందోళన సాగించి విజయం సాధించాలి. భారత జాతీయ సమైక్యతకు తోడ్పడే ఈ నిర్మాణం జరుగకపోతే జాతికే చాల దురదృష్టకర మవుతుంది. ఇందుకొరకొందరు నిరాహారదీక్ష ఆత్మబలి చేసే స్థితి ప్రభుత్వం తీసుకురకుండా ఈనిర్మాణం జరిగించటం అవసరము.

శ్రీ కోదండరామయ్య : పార్లమెంటు సభ్యులూ పెద్దలూ 30 మంది విజ్ఞప్తి తో సరిపడ్డ రాయబారమైంది. ఇక వెళ్లడి శ్రీకృష్ణ రాయబారము. ఇప్పట్లో రోడ్డు వంతెన నిర్మాణం సాగకపోతే ఉభయ గోదావరి కృష్ణాజిల్లాలలో మరెప్పుడూమరే అవసర కార్యక్రమం జరిగించుకోలేని దుస్థితి ఏర్పడుతుంది. నిర్మాణం సాధించుటకు దీక్షతో పూనికతో నిరవధిక కృషి కావాలి. ఆ కృషికి ప్రజాబలం,సద్భక్తూ పూర్తిగా ఉండాలి. గోదావరినది దాటేందుకు రైలు స్టేషన్లలో పడవల రేవులలో నిత్యమూ ప్రజలు పడే బాధలు మనకు కన్పిస్తూనే ఉన్నాయి. ఈ వంతెనవల్ల ఆ నిత్యబాధ తీరుతుంది. అట్టి వంతెన నిర్మాణాని కవసరమైన 2న్నర కోట్ల రూపాయలు లేవనటం ఇతర దేశాల వారెవరైనా వింటే నవ్వుతారు. ఎన్ని ప్రాజెక్టులకో ఎన్ని వేల కోట్లో ఖర్చుపెట్టే మన ప్రభుత్వం ఈ రెండు కోట్ల ఖర్చుకూ వెనుదీయటం సిగ్గు లేకపోవటం మన భారత ప్రభుత్వానికే పరువు తక్కువ. ప్రజాభిప్రాయం భారత ప్రభుత్వం మన్నించేందుకు నిరంతర కృషికి ప్రజలంతా దీక్ష కంకణం కట్టుకోవాలని ఉద్బోధించారు. భారత రేశంలో అన్ని ప్రాంతాలకు అవసరమైన సౌకర్యాలు చేయాలని నెహ్రూ సంకల్పించిన ఆశయం ఈ చిన్న ఖర్చుకు వెనుదీయటంలో నమ్ము కావలసినదేనా ?

టి. టి. కె. వ్యతిరేకత గురించి ఎవరో వత్తిస్తే—మనకే పనికావాలి అంతేగాని ఆయన పదవిలో ఉంటాడా పోతాడా? అనే ప్రశ్న వస్తున్నారు. ఆయన ఎన్నో సార్లు వెళ్లాడు, మళ్లా వచ్చాడు అందులో మనకేం ప్రమక్తి అన్నారు.

ఈ సభలో చేసే నిర్ణయానికి బద్ధులనై వ్యవహరించగలనని పార్లమెంటు సభ్యుడు శ్రీ మిక్కిలి నూర్యనారాయణ తాలు వ్రాశారని వెల్లడించారు.

శ్రీ గొమ్మిడిపల సుబ్బారావు : "ఉత్తరాన్నుంచి దక్షిణానికి సేనలు తరలించడానికి గత యుద్ధంలో ప్రభుత్వం ఇప్పటి రైలు వంతెను ఎట్లు ఉపయోగించారో మనకు తెలుసును. అందువల్ల ప్రజలకుకలిగే ఇబ్బందికూడా తెలుసును. ఇప్పుడు ఇంకా ఆత్యంతిక పరిస్థితిలో ఉన్నాము. ప్రభుత్వం ఈ విషయం గమనించడం చాలా అవసరము. సొమ్ము లేదనటం సిగ్గుచేటు. సొమ్ము కావాలంటే ప్రభుత్వం భరించవచ్చు. లేదా ప్రజలు యివ్వగలరు. కాని పూనికయే లోటుగా ఉంది. మన శాసన సభ్యులలో—పార్లమెంటు సభ్యులలో తగినంత చైతన్యం దీర్చా లేకపోవటమే పని జరగకపోవటకు కారణంగా కన్పిస్తుంది.

గోదావరి బారేజి— పోలవరం రిజర్వాయరు—రామపాదసాగర ప్రాజక్టు నిర్మాణాలు జరగవలసి ఉంది. ప్రజలు ఎట్టుదలతో ఏకోన్ముఖంగా ఆందోళన జరిపితే గాని అవుతు జరుగవు..

డాక్టర్ జె. రామకృష్ణారావు (నిడదవోలు) : డబ్బు లేదనటం సబబుగాదు. మనఉభయగోదావరిజిల్లాలలో నిర్మాణములకుమాత్రమే డబ్బులోటు వస్తుందా ? ఉభయ గోదావరి జిల్లాల్లో 38 మంది శాసనసభ్యులున్నారు. పార్లమెంటు సభ్యులున్నారు. వీరి బాధ్యత— విధులూ ఏమిటి? పని ప్రారంభించి సొమ్ము కావాలంటే ప్రజలిస్తారు. కాని పని ప్రారంభించకుండా మీరు సొమ్ము ఇస్తే చేస్తామని అనే షరతు పెట్టడం చాలా దురదృష్టకరం. అది పాలించే పెద్దలు అడగవలసినదికాదు. పుష్కరాలకు యాత్రికులను వసూలు చేస్తే ఒక్కరోజులో విజయవాడలో రు 25 వేలు వచ్చింది శ్రీలక్ష్మీకడితే నడిచినవారివద్ద నెల్లా వస్తుంటాయనలు వసూలు చేసినా పెట్టిన సొమ్ము రాబట్టవచ్చు. రామేశ్వరంవద్ద కోటిరూపాయలు ఆవసరంకొరకు ఏ పార్లమెంటు మంజూరుతో ఖర్చు చేశారు.?

శ్రీ చామర్తి వెంకటరమణారావు: కొత్తూరు పంచాయితీ అధ్యక్షులు ఈ సందర్భంలో తీర్మానాలు చదివి ప్రతిపాదించారు. ఈ కార్యసాధనకు పశ్చిమ గోదావరిజిల్లా ప్రజల సంపూర్ణ సహకారం ఉంటుంది అన్నారు.

శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య : (భారత సేవక సమాజ సైనిక కార్యదర్శి) : రోడ్డు వంతెన నిర్మాణం ఒక సమస్యగా—ప్రజాందోళన జరగవలసిన స్థాయికి దిగజారటం చాలా విచారకరము. డబ్బు మాట వట్టి సాకు మాత్రమే ఈ పని జరగాలంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారానే మన సొమ్ము చూపించి కార్యసాధనకు పాటుపడాలి. గోదావరి ఫెర్రీసర్వీసుకు సం. 13 రు 3 లక్షలుఆదాయం కంట్రాక్టర్లు ద్వారావస్తోంది. వాస్తవం గుర్తుకు తెస్తున్నారు. ఈ చిన్న నిర్మాణం చేయలేమనటం సిగ్గుచేటు కాదే గదిపై 17 వంతెనలున్నాయే ? గోదావరిపై ఇంతవరకూ ఒక్క వంతెనైనా లేదేమని అడుగుతున్నాను.

శ్రీ క్రొవ్విడి లింగరాజు : ఇది స్థానిక సమస్యకానే కాదు. ఇది జాతీయాపరం. జాతీయ అవసర దృష్ట్యా అన్ని రవాణాలకూడా యోగించేటట్టు నిర్మించడం ప్రభుత్వధర్మం. అలమూరు వంతెన-భద్రాచలం వంతెన ఇంకా పూర్తికాలేదు. అయినా జాతీయ రహదారి కని అంతగా ప్రయోజనకరంకావు. మనమీద ఇంత కార్పణ్యం (ఉభయ గోదావరులపై) కేంద్ర ప్రభుత్వానికెందుకో అర్థం గావడము లేదు. కేరళక్షణ దృష్ట్యాగల అవసరమైనా కేంద్ర ప్రభుత్వం గమనించకపోవడం చాలా శోచనీయమన్నారు. కుటుంబ నియంత్రణకు 90 లక్షలు ఖర్చుపెడుతూ ఉన్న ఈ ప్రభుత్వం దీనికి కోటి రూపాయలు కేటాయించకపోవడం. నా మిత్రుడు శ్రీ సంజీవరెడ్డి గోదావరిజిల్లా కోసైనా రావాలంటే అలా రాయు చూచు అంటాడు. ఎందుకో ఈ నమతి తల్లి హర్షిస్తుంది.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ విషయం సమర్థిస్తే, కార్యం సాధించాలి. మనం కేవ్ల రహదారి సౌకర్యాలకే ఇంత అందోళన చేయవలసివస్తుందంటే—ప్రజాస్వామ్యంలో పెద్దలో లోపమున్నదనిపిస్తోంది. (మధ్య అడిగితే—బరాక్ కష్టాంగదా అంటారు. అది జరుగుతుందో లేదో అది లేకుండా పోలేం. రోడ్డు వంతెనను వేరే మార్గ ఇప్పుడుమం ప్రభుత్వమునకు అడుగుతాను.

శ్రీ మండూరి సామసుందరం : భిక్షి పెద్దలకు సర్వ చెప్పడం అనేది అవసరం లేదు. ఇంతమందికి కావాలన్న వంతెన అర్థిక మంత్రివర్గ అగిపోతోంది. రోడ్డువంతెన లేకుండా రైలువంతెన నిర్మాణం జరిగితే రైళ్లుమాత్రం నడవవు అని ప్రధానికి చెప్పాలని కార్యాచరణ సంఘానికి నా సలహా.

శ్రీ ఎమ్ముల వెంకన్నచౌదరి : రైలువంతెన నిర్మాణం ఖర్చుయిస్తే రోడ్డువంతెన నిర్మాణ జరుగదని చాలారు నాయకులేదో చేశారే ఆశ నరించింది. ప్రజలు సంఘటిత కార్యసాధనకు పూనుకోవాలి. 70 కిలోమీటర్లు ఆర్డ్యోగా శ్రీ పీలేటి జన్నా పత్రికా ప్రత్యక్ష చర్యకు చాలా ఉద్రేకంతో ప్రబోధించారు.

శ్రీ గోపరాజు రాజన్న, శ్రీ పి. వి. ఎస్. శాస్త్రి : ప్రకాశ.పరంగులేని తోటు మన ఆంధ్ర నాయకత్వంలో ఈ విషయంలో స్పష్టంగా కన్పిస్తోంది. అన్నారు

శ్రీ పాలాటి అప్పారావు (జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి) : ఆంధ్ర నాయకుడు నాయకత్వం ఈ విషయంలో అవసరమైన అలసత్వ వైఖరిని విమర్శించారు పార్లమెంటు సభ్యులూ శాస సభ్యులూ ఈ సమస్యపై రాజీనామా చేయ సిద్ధం కావాలి ఉద్బోధించారు.

శ్రీ వెన్నేటి సత్యనారాయణ కట్టుదిట్టమైన—పటిష్ఠమైన ప్రజాందోళన అవసరమన్నారు.

కార్మిక నాయకుడు శ్రీ కలంశ్రీ రామారావు కేంద్రంలోని ఆంధ్రమంత్రులంతా ఈ సమస్యపై రాజీనామా చేయాలన్నారు. ఆంధ్రుల్లో దీక్ష— ఐక్యత లోపంవల్ల ఈ పని ఆగిందన్నారు.

శ్రీ గంధం సీతారామాంజనేయులు రిండు కోట్ల ఖర్చులో వంతెన నిర్మాణానికి ప్రజలింత ఆందోళన చేయాలా ? త్యాగాలుచేసే స్థితి కావాలా ? అని ప్రశ్నించారు.

శ్రీ యామా వెంకటస్వామి : ఆంధ్రజాతి కదుగడుగునా అడ్డు తగిలే పెద్ద మనుష్యులు కేంద్రంలో పాతుకుపోయి అవకారం చేస్తున్నారు. ఆంధ్రులు తల్లితండ్రులు లేని అనాథస్థితిలో ఉన్నారని అభివర్ణించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : మన బంగారం మంచిదయితే ఎవరేమి చేయగలరు. ఆంధ్ర పార్లమెంటు సభ్యులెంత పూనికతో కృషి చేశారనేది యోచించాలి. అందుకని ఒక సమస్యపై ప్రతినిధివర్గం ఢిల్లీ వెళ్లి గట్టిగా కడుపాలి. మనం అంటే గౌరవమైనా ఉండాలి, భయమైనా ఉండాలి. లేదా ప్రతిమాలిచేయించుకోవాలి. అందుచేత ఢిల్లీ, మకాంతో అందోళన సాగించాలన్నారు. టి. టి. కె. ఈ వంతెన తాను మంత్రిగా ఉండగా జరగదన్నారని పత్రికలో చదివిన వారంలోనే కాన్పూరు మ్యూర ఖర్చుపెట్టి వంతెనను 6 మైళ్ల దూరంలో మరొక డబుల్ దెక్కర్ వంతెన మంజూరు చేయబడ్డట్టు చూచాను. ఈ వంతెన కావాలి. టి. టి. కె. పోతానంటే పోనివ్వండి. లాల్ బహదూర్ నిజ యోధుడు. అయనకు నచ్చజెప్పి చేయించుకోవచ్చునే నేను నమ్ముతున్నాను. కర్తృంగానం చేయుట్కురేయు వర్తిస్తే,అయిన మాత్రం త్రీవ్రతరం చేయాలి. అది చాలు. టి . టి.కె.ను మనవాళ్ళనన్నా ప్రక్కతాళాచేస్తే మాత్రం పని జరగదు.

నన్ను బాధేయు నన్ను వంతెనలూ గోదావరిపై నిర్మాణమవుతున్నాయన్నా—ఈ రోడ్డు వంతెన ఖర్చు చాలా ఎక్కువ, పని రక్షణ మంత్రిగారయితే ఈ వంతెన ఎలకో,కోలేరా అన్నారేకనుక నిర్మాణం చేయించేవారేమో వర్తిస్తే,అయిన వంతెన త్రీవ్రతరం చేయాలి. అది చాలు. టి . టి.కె.ను మనవాళ్ళనన్నా ప్రక్కతాళాచేస్తే మాత్రం పని జరగదు.

నన్ను బాధేయు నన్ను వంతెనలూ గోదావరిపై నిర్మాణమవుతున్నాయన్నా—ఈ రోడ్డు వంతెన ఖర్చు చాలా ఎక్కువ, పని రక్షణ మంత్రిగారయితే ఈ వంతెన ఎలకో,కోలేరా అన్నారేకనుక నిర్మాణం చేయించేవారేమో వర్తిస్తే,అయిన వంతెన త్రీవ్రతరం చేయాలి. అది చాలు. టి . టి.కె.ను మనవాళ్ళనన్నా ప్రక్కతాళాచేస్తే మాత్రం పని జరగదు.

'అవినీతి నిర్మూలనకు తీవ్ర కృష

జిల్లా కేంద్రాలలో రిపబ్లిక్ ఉత్సవాలు

విజయవాడ, జనవరి 21—రిపబ్లిక్ దినోత్సవాలు విజయవాడలో సరాసంబరంగా జరిగినప్పటికీ కార్యచరణ పద్ధతిలో జరిగినాయి.

రైల్వే లవరణలో జాతీయ పతాకను ఎగురవేస్తూ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా రైల్వేవారు దక్షిణపు అలవాట్లు వృద్ధి చేసుకోవాలనే, ప్రజా సేవ చెయ్యాలనే కాంక్షను పెంపొందించుకోవాలనీ వుద్బోధించారు. గత కొద్ది సంవత్సరాలుగా రోడ్డు రవాణా సంస్థలు రైల్వేకు గట్టి పోటీగా తయారవటం చేత రైల్వేల ఆదాయం పడిపోయిందని ఆయన చెప్పారు. అందుచేత రైల్వేవారు ఇంకా ఎక్కువగా కృషి చేయవలసిన అవసరం ఎంతో కలదని అన్నారు. విజయవాడ రైల్వేయార్డు అభివృద్ధి పర్యటంలో ఎక్కువ కృషి చేసినందుకు ఆయన కొందరికి బహుమతులు ప్రదానం చేశారు.

కొత్త పేటలోని కాంగ్రెస్ కార్యాలయంపై కృష్ణా జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంకాలం కార్యకర్తల సభలో శ్రీ చిట్టి మాట్లాడుతూ నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను నిదారించి, వీటినిరిష్కారానికి సంఘటితంగా కృషిచేయాల్సి ఉన్నదన్నారు

శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య అల్పాహారం విందు చేశారు

ఎన్ ఆర్ ఎల్. సి.ఏ ఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామారావు పతాకావిష్కరణ జరిపారు.

గుడివాడలో

గుడివాడలో ఉత్సాహంగా రిపబ్లిక్ దినోత్సవం జరిగింది అన్ని అధికార, అనధికార భవనాలు, విద్యా సంస్థలలో జాతీయ పతాకావిష్కరణలు జరిగాయి. స్థానిక ఎ.ఎన్.ఆర్. కళాశాలలో 350 మంది సీనియర్ ఎన్ సీ సీ లు విన్యాసం జరిపారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ ఎఫ్. త్యాగరాజ పతాక స్వీకారం చేశారు. కదనరంగ దృశ్యాలను ప్రదర్శించారు కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ పి వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు

ఎన్ సీ ఎస్ హయ్యర్ సెకండరీ స్కూలులో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎన్. రంగారావు, గుడివాడ కమీషనర్ ఎన్. సీ. సీ. జూనియర్ బాల—బాలికా దళాల విన్యాసంలో పతాక స్వీకారం చేశారు. స్థానిక ప్రముఖులు పెక్కుమంది హాజరైనారు.

గుడివాడ రైతుమిల్లర్ల సంఘం, లయన్స్ క్లబ్బు, రోటరీ క్లబ్బు, హోటలు యజమానుల సంఘం, సినిమాహాలుల యజమానుల సంఘాలవారు ఒక్కొక్కరు ఒక్కొక్క స్వాతంత్ర్యోపాయులు కిమ్మతు చేసే రెండు రోలింగ్ ట్రోఫీలను, శ్రీ రావి శోభనాద్రి చౌదరి, వాణిజ్యమండలి, వగైరా సంస్థలు సంఘంవారు విడిచిగా కప్పులను ఎన్. సీ. సీ ప్రోత్సహించడానికిగాను ఆయా విభాగాలలో ఉత్తముడుకు బహూకరించే నిర్ణాటు చేశారు శ్రీమతి వల్లభనేని కమలమ్మ, శ్రీ కరిపినేని వెంకటరత్నం (కారెవ్.ర్.) శ్రీ పి. రామచంద్ర చౌదరిగారు 3—5 వందలు కిమ్మతు చేసే రోలింగ్ వెండి ట్రోఫీలను జూనియర్ డివిజన్‌కు ఇచ్చారు. కమాండింగ్ ఆఫీసరు మేజర్ వై. వి. రమణ గుడివాడ ప్రముఖుల ప్రోత్సాహాన్ని ప్రశంసించి, వారికి అభినందనాలు తెలియజేశారు.

రాత్రికి విందు అనంతరం సినోద కార్యక్రమం జరిగింది. విజయవాడ, బందరు, ఏలూరు, భీమవరం ఎన్. సీ. సీ. ఆఫీసర్లు కార్యక్రమానికి హాజరైనారు. మేజర్ వై. వి. రమణ అభివందనాలతో కార్యక్రమం ముగిసింది

రాజమండ్రిలో

రాజమండ్రిలో రిపబ్లిక్ దినోత్సవం ఏటా జరిగినంత ఉత్సాహంతో జరగలేదు. గత ఆగస్టు 15 న జరిగినంత వేడుకగాకూడ లేదు. ధరల విపరీత పెరుగుదలవల్ల ప్రజలయిబ్బందియే ఉత్సాహాన్ని తగ్గించిందని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు.

క్రిందిచోట్ల జాతీయపతాకారోహణోత్సవాలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు సబ్‌కలెక్టరు కార్యాలయం, తాలూకా ఆఫీసు, కోర్టులు, హైవేస్ యింజనీరు కార్యాలయం, ప్రభుత్వ కళాశాల, ఉపాధ్యాయ శిక్షణ కళాశాల, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములపై ఆ యా కార్యాలయాల అధిపతులు పతాకోత్సవం జరిపారు.

పురపాలకసంఘం కార్యాలయ భవనంపై స్పెషల్ ఆఫీసరు శ్రీ టాకూర్‌రావు, సుబ్రహ్మణ్య మైదానంలో పట్టణ కాంగ్రెసు, యువజన మండల కాంగ్రెసుల ఆధ్వర్యాన శ్రీ కొప్పూరి నాగిరెడ్డి, కాస్మొపాలిటన్ క్లబ్బు, రాజమండ్రి కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సుల భవనములపై తదధ్యక్షులు శ్రీ వాడ్రేవు బాపిరాజు, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సువద్ద డైరెక్టరు శ్రీ అయ్యరథనాథ్ చౌదరి, పాగారు పరిశోధనసంస్థవద్ద డైరెక్టరు డాక్టర్ గోపీనాథ్ పతాకారోహణ జరిపారు.

సేవరునిల్సు, సి. టి. ఆ. ఎ. సిబ్బందీ ఆటల పోటీలు నిర్వహించారు.

వీరేశలింగం సెకండరీస్కూలువద్ద మాజీ శాసనసభ్యులు శ్రీ పుసులూరి కోదండరామయ్య పతాకారోహణ జరిపి, ప్రసంగించారు. శ్రీ మాచిరాజు చంద్రశేఖరం క్రమశిక్షణ గురించి హితోపదేశం చేశారు. విద్యాలయ మేనేజరు శ్రీ మేదూరి సత్యనారాయణ విద్యాలయ ప్రశస్తి స్మరించారు.

(స్వ. వి.)

బాపట్లలో

నేడు బాపట్ల పట్టణంలో రిపబ్లిక్‌దినోత్సవాలు అతివైభవంగా జరిగాయి. మునిసిపల్ ఆఫీసు, తాలూకా ఆఫీసు, వ్యవసాయ కళాశాల, పోస్టాఫీసు వగైరా ప్రభుత్వ కార్యాలయాలవద్ద జండావందనోత్సవాలు జరిగాయి. మునిసిపల్ హైస్కూలు ఆవరణలో విద్యార్థుల సైనిక కవాతు ప్రదర్శనం జరిగిన తర్వాత కమీషనరు శ్రీ వి. వి. రాఘవరావు జండా ఎగురవేశారు. బడిపిలలకు మిఠాయిలు, తినుబండారాలు పంచారు. హిందీ ప్రేమీమండలి వద్ద డాక్టరు యస్. వి. చలపతిరావు పతాకావిష్కరణ కావించారు. తర్వాత జరిగిన సభకు శ్రీ పేరల వెంకటకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ యం. సత్యనారాయణ ప్రసంగించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు హిందీ సమాన పత్ర వితరణ జరిపారు. బాపట్ల అర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో జరిగిన ఉత్సవంలో ఆంధ్ర యూనివర్శిటీ సెనెటరు శ్రీ కోనా ప్రభాకరరావు జాతీయపతాకావిష్కరణ జరిపి సభకు అధ్యక్షతవహించారు. శ్రీ జి. యస్. సోమయాజులు 'జాతీయ సమైక్యత' అను విషయముపై ప్రసంగించారు.

చిత్తూరు

చిత్తూరుకుచేరిన జానకారపల్లెవద్దనుండ్ర పోలీసు పెరేడు మైదానములో రిపబ్లిక్‌దినోత్సవ మతి సంభ్రమంగా జరిగినది. జిలా కలెక్టరు శ్రీ లక్ష్మారెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేసి పతాకానికి వందనం సమర్పించారు. తర్వాత సైనికవిన్యాసాలు జరిగినవి. ఈ విన్యాసాలలో ఎన్. సి. సి., ఏ. సి. సి., దళములవారు, గైడ్సున్ను పాల్గొన్నారు. అందరున్నూ పతాకమునకు వందనము లర్పించారు. సీమ్మట కలెక్టరుగారు రిపబ్లిక్ విషయమై మాట్లాడినారు. శ్రీ పాలకల నరసింహారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ ఎన్. డి. నాయుడు ఉపన్యసించారు.

తాలూకా ఆఫీసులో బీదల కన్నదానం జరిగినది. జిల్లా పరిషత్తు హైస్కూలు ఆవరణంలో శ్రీ ఎన్. పి. సి. వరంగాలయాయుడు గారి యాజమాన్యమున బహిరంగసభ జరిగింది. అప్పుడు కలెక్టరు శ్రీ లక్ష్మారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ బాలకృష్ణగారున్ను ప్రసంగించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనములు జరిగినవి. అంతటితో కార్యక్రమం ముగిసినది.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమం యథావిధిగా జరిగినది. పంపూధ్యక్షుడు శ్రీ డి. ఆంజనేయులు నాయుడు పతాకప్రతిష్ఠ చేశారు. సాయంత్రం గొప్ప వూరేగింపు జరిగినది. హిందీ విశారద విద్యాలయంలో రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరుపబడినది. దక్షిణభారత హిందీ ప్రచారిణీసభ వైస్ ఛాన్సలర్ శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ వందన పురస్సరంగా జాతీయపతాకము నెగురవేశారు. ఈ ఉత్సవ సందర్భమున మైదానంలో శ్రీ ఎన్. పి. వెంగ్రలాయ నాయుడు అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగినది. శ్రీయుతులు మల్లబాబు గోపాలన్, చిన్న అణ్ణామలై, రాటకొండ నరసింహారెడ్డి, ఆర్. ఎస్. పాండ్యన్, పి. ఎమ్. సర్దారుఖాన్‌గార్లు ఉపన్యసించారు. చిత్తూరులోగల అన్ని హైస్కూళ్లలోను పతాకోత్సవములు జరుపబడినవి. (స్వ. వి.)

కర్నూలు

కర్నూలు పట్టణకాంగ్రెసు ఆధ్వర్యాన భారత రిపబ్లిక్ దినోత్సవము జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగింది. కర్నూలు పట్టణంలోని పలు చోట్లు కూడా రిపబ్లిక్ దినోత్సవాలు జరిగినవి. స్థానిక పోలీసు మైదానంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదరు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తర్వాత సైనికవందనము జరిగింది. స్థానిక పాఠశాలలలో బాలబాలికల ప్రదర్శనములు జరిగాయి. సాయంత్రం జిల్లా పరిషత్తు సమావేశాలలో బహిరంగసభ జరిగింది.

బళ్ళారి

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఇక్కడ కన్నులపండువుగా పోలీస్ పెరేడ్ జరిగినది. డిప్యూటీ కమీషనర్ శ్రీ డి. ఎస్. రాఘవేంద్రాచార్ జాతీయపతాకమును ఎగురవేశారు. మార్చ్‌లో ఎన్. సి. సి. విద్యార్థులు హోంగార్డులు పాల్గొన్నారు. పెరేడ్ అనంతరము జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను చదువగా, అక్కడ చేరినవారంతా ఆ ప్రతిజ్ఞను పలికారు. వీధి పోటీలలో నెగ్గినవారికి శ్రీ రామనాథన్ బహుమతులు పంచిపెట్టారు. ఆస్పత్రులలో రోగులకు పండ్లు, మిఠాయిలను జిల్లా రెడ్‌క్రాస్ విభాగంవారు పంచిపెట్టారు. మున్సిపాలిటీవారు 'రిపబ్లిక్ సర్కిల్' అనే ట్రాఫిక్ సర్కిల్‌ను ప్రారంభించారు. ఈ సర్కిల్‌కు డిప్యూటీ కమీషనరు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ భాస్కరనాయుడు అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

నెల్లూరు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నెల్లూరు పట్టణమంతా శోభాయమానంగా అలంకరించబడినది. పోలీసు మైదానంలో, ఇన్‌ఫార్ట్రీ కలెక్టరు (శ్రీ పల్లియప్పన్, సాయుధ పోలీసులు, ఏ.సి.సి, ఎన్.సి.సి.విద్యార్థులు, హోంగార్డులు విన్యాసపూర్వకంగా సమర్పించిన వందనమును స్వీకరించారు. వి. ఆర్. కాలేజి మైదానములో జరిగిన ఉత్సవసభలో పట్టణంలోని హైస్కూళ్ల బాల బాలికలు డ్రిల్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. నృత్య ప్రదర్శనం కూడా జరిగింది.

సభకు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ ఇరువురు నాయకులు రిపబ్లిక్‌దిన ప్రాముఖ్యతను వివరించారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ స్వామిదాస్ అతిథులకు స్వాగతం చెప్పారు.

తంతి తపాలాశాఖవారు తమ కార్యాలయాలపై జాతీయపతాకమును ఎగురవేశారు. అధికార అనధికార కార్యాలయాల భవనాలన్నిటిపై జాతీయపతాకము ఎగురవేయబడినది. జిల్లా పరిషత్ ఎల్. పి. హాలు, నెల్లూరు సెంట్రల్ కో—ఆపరేటివ్ బ్యాంక్ విద్యుద్దీపాలతో చక్కగా అలంకరించబడినవి. (స్వ. వి.)

—:o:—

భీమవరం వాణిజ్య మండలి

భీమవరం, జనవరి 31 : భీమవరం వాణిజ్య మండలివారు నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ బొండాడబంగార్రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కురిశేటి శ్రీరామమూర్తి, జి. నాగేశ్వరరావు, కార్యదర్శులుగా శ్రీయుతులు తటవర్తి నరసింహారావు (జనరల్), ఎం. నాగేశ్వరరావు (అడ్మినిస్ట్రేషన్), కవిగొట్ల నరసిహమూర్తి, అర్థిక కోశాధికారిగా శ్రీ ఎన్. సూర్యనారాయణరావు, సభ్యులుగా శ్రీయుతులు తటవర్తి వెంకట సుబ్బారావు, కురిశేటి నాగభూషణం, భూపతిరాజు శ్రీరామరాజు, కంచర్లతాతారావు, తటవర్తి వెంకట్రావు, బొండా సత్యనారాయణమూర్తి, గవిడి సూర్యనారాయణగారు ఎన్నికయ్యారు. (స్వ. వి.)

రాష్ట్రాలలో ఉత్సవాలు

మద్రాసులో

మద్రాసు, జనవరి 30: మద్రాసు రాష్ట్ర గవర్నరు శ్రీ చంద్రారెడ్డి రాష్ట్ర మంత్రులతోను ప్రభుత్వ కార్యాలయ సిబ్బందితోను ఈ ఉదయం పెరేడ్ గ్రౌండ్స్‌లో సమావేశమై రెండు నిముషములు మౌనం వహించారు. స్వతంత్ర సమర మృతవీరుల గౌరవస్మృతి చిహ్నంగా ఈ మౌనం వహించటం జరిగింది.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా నిర్మించబడిన మహాత్మాగాంధీ విగ్రహానికి ఎదురుగా ఈ పవిత్ర కార్యక్రమం జరిగింది. మౌన నిర్వహణ ఆద్యంతాలలో పార్టు సెయింటు జార్జి ప్రాకారములనుండి ఫిరంగులు మ్రోగినవి.

బీహార్‌లో

పాట్నాలోని గాంధీమైదానంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాన్ని తిలకించడానికి లక్ష మంది హాజరైనారు.

బీహార్ గవర్నర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి సైనిక దళాల వందనం స్వీకరించారు.

మధ్యప్రదేశ్‌లో

భోపాల్‌లోని లాల్‌పెరేడ్ గ్రౌండ్స్‌లో నిన్న జరిగిన ఉత్సవంలో మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ గౌరవ వందనం స్వీకరించారు.

తమ నిధిని ప్రశంసనీయంగా నిర్వహించిన మధ్యప్రదేశ్ పోలీసు ఆఫీసర్లు, ఉద్యోగులు 18 మందికి ఆయన పతకాలు బహూకరించారు.

అస్సాంలో

అస్సాం, నాగభూమి గవర్నర్ శ్రీ విష్ణు సహాయ్ నిన్న షిల్లాంగ్‌లో రిపబ్లిక్‌దినోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనిక దళాల వందనం స్వీకరించారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ మాతృభూమి పరిరక్షణకు దీక్షాకంకణం ధరించవలసిందిగా ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు.

జమ్మూ - కాశ్మీర్‌లో

శ్రీనగర్‌లో జరిగిన ఉత్సవంలో కాశ్మీర్ పర్క్సు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఘులాం రసూల్ సైనిక వందనం స్వీకరించారు.

పంజాబ్‌లో

నిన్న చండీఘర్‌లో జరిగిన ఉత్సవంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సైనిక దళాల వందనం స్వీకరించారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ దేశంపట్ల తమ విధులను నిర్వర్తించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో

ఉత్తర కలకత్తాలో పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ ఈ సభలో మాట్లాడుతూ, భారత దేశం ప్రజాస్వామ్య, సోషలిస్టు దేశంగా రూపొందడానికి కృషిచేస్తున్నదని పేర్కొంటూ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పాత్రను, నవభారత నిర్మాణంలో నెహ్రూ పాత్రను స్మరించారు.

ఢిల్లీలో జనవరి 27 న జరిగిన జాతీయ సైనిక యువజన దళాల వైమానిక విన్యాసాలను శ్రద్ధగా తిలకిస్తున్న ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ చవాన్, మేజర్ జనరల్ బీరేంద్రసింగ్

"ఒకే సిద్ధాంతంకల పక్షాలన్నీ ఏకం కావాలి"

సంయుక్త సోషలిస్టు సమావేశాలలో జోషి సూచన: పార్టీ దశ సూత్ర పథకం వెలడి

వారణాసి జనవరి 30 :

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పడే ఓట్లు చీలిపోవడాన్ని తప్పించమని ప్రతిపక్షాలకు సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎమ్ జోషి విజ్ఞప్తి చేశారు.

ఆయన ఎస్. ఎస్. పి. ప్రథమ ప్రారంభపు సమావేశంలో అధ్యక్షోపన్యాసాన్ని ఇస్తూ ప్రతి పక్షాలు తమ సూత్రాలను, వ్యక్తిత్వాన్ని మార్చుకోకుండానే ఇలా చేయడాన్ని సాధ్యం చేయాలని అన్నారు.

ఇందుకు ఒక మార్గం ఏమిటంటే తమకు చక్కటి నిర్వహణ పలుకుబడి ఉన్న చోట్లలోనే ప్రతిపక్షాలు తమ అభ్యర్థులను నిలబెట్టాలని శ్రీ జోషి అన్నారు.

ప్రజాస్వామ్యం దృఢత్వ ఏకాభిప్రాయం గల పక్షాలు కలవడం అవసరమని, ఆయన అన్నారు.

దేశంలో సోషలిస్టు ఉద్యమం చాలాక్లిష్ట పరిస్థితులలో సాగుతోందని, కాంగ్రెస్ ఈ విషయంలో ప్రజల ఆశలను తీర్చడంలో విఫలమైందని, ఇందువల్ల ప్రజలలో నిరాశ నిస్పృహలు పెరిగిపోతున్నాయని శ్రీ జోషి చెప్పారు. దేశవిద్రోహక, విచ్ఛిన్నాత్మక శక్తులు ఈ అవకాశాన్ని కొల్లగొడ్తున్నాయి.

భారత్‌లో సామ్యవాద ఉద్యమానికి ఇది "అతి ప్రయత్నమవ", "ఈ అవకాశాన్ని జారవిడుచుకున్నట్లయితే చరిత్ర మనలను క్షమించదని" శ్రీ జోషి అన్నారు.

సాంఘిక పద్ధతులలో తీవ్రమైన మార్పును తీసుకురానందుకు కాంగ్రెస్‌ను శ్రీ జోషి విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాల కార్యక్రమాలవల్ల వద్దతులవల్ల ధనవంతులు మరీ ధనవంతులుగాను, పేదవారు ఇంకా పేదవారుగాను తయారవుతున్నారనిప్రణాళికా రచనలో తప్పులుం డడంవల్ల అత్యవసర వస్తువులు ప్రత్యేకించి ఆహారధాన్యాల ధరలు "ఆకాశం అంత ఎత్తుకు ఎగిరిపోతున్నా" యని ఆయన అన్నారు.

దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చేందుకు ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రభుత్వ గుత్తాధికారం ఉండాలని, దీనితోపాటు ఉత్పత్తిదారుడికి లాభదాయకంగా ఉండే ధరల చెల్లింపు కూడా జోడింపబడాలని ఆయన అన్నారు.

శ్రీ జోషి ప్రభుత్వ భాషా విధానాన్ని విమర్శిస్తూ హిందీ మాట్లాడనివారి మీద హిందీని బలవంతంగా రుద్దకూడదని అన్నారు. రాజ్యాంగంలోగుర్తింపబడిన 14 భాషలకు వాటివాటిస్థాయిని గుర్తించడమే సరయిన భాషా విధానమని ఆయన అన్నారు.

తర్వాత శ్రీ జోషి భారత విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ, విజయధవిధానం తీవ్రంగా లేదన్నారు.

సాంఘికంగాను, ఆర్థికంగానూ విస్మరాత్మకమైన మార్పులు సాధిస్తే తప్ప, భారత్ లాంటి అభివృద్ధి చెందని దేశం విజయధవిధానంలో ఇటు సక్రమంగా ఉండలేదని, అటు తనకెదురయ్యే సవాళ్లను ఎదుర్కోలేదని ఆయన అన్నారు.

సోషలిస్టు— ప్రజాసోషలిస్టు పార్టీలు ఎస్. ఎస్. పి. గా కలిసి పోవడాన్ని ఆయన ప్రస్తావించి ఇలా కలిసిపోయింతర్వాత కొన్ని తగాదాలు వచ్చినందుకు ఆయన తన విచారాన్ని వ్యక్తపరిచారు. ఈ తగాదాలు పరిష్కారమయి పోయి సహనం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం భవిష్యత్తులో జరుగుతాయని తాము ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సోషలిస్టు కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు స్థానిక స్వయం పరిపాలన రంగంలో ఒక ప్రత్యేక ప్రయత్నం జరగాలని ఇలా చేసినట్లయితే ప్రజాస్వామ్యయొక్క వేళ్లు బాగా నాటుకుని తీవ్రతరమైన మార్పులు తీసుకురావటానికి సరిపడే విప్లవాత్మక శక్తులు ఉద్భవిస్తాయని ఆయన అన్నారు.

శ్రీ జోషి ఒక దశ సూత్ర ప్రణాళికను వివరించి ఇది లేకపోయినట్లయితే, సామ్యవాదం అనేది ఒక నినాదంలా ఉండి పోతుందని అన్నారు.

అత్యల్ప, అత్యధిక ఆదాయాల మధ్యవ్యవహారం 1:10 గా ఉండాలని, ఈ సూత్రాన్ని కట్టిగా అమలు జరపాలని ఆయన కోరారు. ప్రతివారి ఆదాయమూ నూరు రూపాయలకు తక్కువగా ఉండేంతవరకు, ఎవరి ఆదాయమూ కూడా వెయ్యి రూపాయలకు మించకూడదు.

విద్య విధానం ఇప్పటిలా కాకుండా పాఠశాలచదువు ఏక పద్ధతిలో ఉండాలనిఆయన అన్నారు.

ఉత్పత్తి పెంపుదల మార్గాల పరిశీలన

ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30 : వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచే మార్గాల పరిశీలనకు, వ్యవసాయ కూలీల పరిస్థితి మెరుగు పరచే పద్ధతులు ఆలోచించడానికి ఫిబ్రవరి చివరిలో గాని, మార్చి మొదట్లో గాని ఢిల్లీలో వివిధ వృత్తుల ప్రాతినిధ్య సమావేశం చేయబోతున్నామని కేంద్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ పాత్ర "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఈ రోజు ఉదయం బెల్లంపల్లి నుంచి రైలులో హైదరాబాద్ వచ్చారు.

ఢిల్లీలో జరిగే సభకు రైతులను, కార్మికులను, వ్యవసాయ కూలీలను, కార్మిక సంఘాల ప్రతినిధులను, అధ్యాపకుల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని, వ్యవసాయ కూలీల విషయంలో చాల శ్రద్ధ వహించవలసి ఉన్నదని కేంద్ర మంత్రి అన్నారు.

బోనస్‌కు సంబంధించిన బిల్లు వచ్చే బడ్జెట్ సమావేశంలో ప్రవేశ పెడతామని కార్మిక మంత్రి చెప్పారు.

—:o:—

మరమగ్గాల అభివృద్ధి

కేంద్ర మంత్రి శ్రీ మనుభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 30— మర మగ్గాలు, చేనేత రంగాలు రెండు ఒక దానితో ఒకటి సహకార భావంతో పని చేయాలని వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా నే డిక్కడ చెప్పారు.

భారతీయ లఘు పరిశ్రమల సంఘాల సమాఖ్య ఆధ్వర్యాన ఏర్పాటైన అఖిల భారత ప్రత్తి మరమగ్గాల సంఘాల సమావేశానికి శ్రీ షా ప్రారంభోత్సవంచేస్తూ చేనేత మగ్గాలకు దెబ్బతలగని రీతిలోనే మరమగ్గాల అభివృద్ధికి ప్రభుత్వం సహాయం అందజేస్తుందని చెప్పారు.

"స్పిన్నింగ్, వీవింగ్" సహకార సంఘాలకు ప్రభుత్వం సహాయం అందజేయాలని తలపెట్టినట్టు శ్రీ షా తెలియజేశారు.

ఎక్స్‌బ్ విధానాన్ని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం మార్గాలను కనుగొంటున్నదని ఆయన చెప్పారు.

మర మగ్గాలపై అశోక్ మెహతా కమిటీ సిఫార్సులు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆమోదయోగ్యంగా కనబడినవని, నూలుకమై న సిఫార్సులను కొనసాగించడానికై అమలు విధానాన్ని నిర్ణయించడమే సమస్య అని ఆయన అన్నారు.

—:o:—

210 గాలన దొంగసారా స్వాధీనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30 : టాక్సు లేట్ సామానులు అని దొంగలేబిల్ అంటించి 21 కేసులలో 210 గాలన్ల సారాను గుజరాత్‌లోని లహమ్మదాబాద్‌కు దొంగతనంగా చేరవేస్తున్న ఒకలారిని కమర్షియల్ టాక్స్ ఆఫీసర్స్ శ్రీ సయ్యద్‌నూర్ మహమ్మద్, శ్రీ ఎం. ఎ. రెఫ్‌లు స్వాధీనం చేసుకున్నారు.

లాభాలను గడించే దృష్టితో మద్య నిషేధం అమలులో ఉన్న ప్రాంతాలకు ఇక్కడి నుంచి దొంగతనంగా సారా చేరవేస్తున్న ఒక వర్తకుడు, ఈ సంఘటనతో పరారీ అయినట్లు తెలుస్తున్నది.

కమర్షియల్ టాక్స్ శాఖ వారు 3,408 రూపాయలు జరిమానా విధించి, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు దర్యాప్తు సాగుతున్నది.

దిగుమతి సర్చార్జీ

బ్రిటన్‌కు యూరోపియన్ రాజ్యాల హెచ్చరిక

జెనీవా, జనవరి 31: దిగుమతులపై ఇప్పుడు బ్రిటన్ విధిస్తున్న 15 శాతం సర్చార్జీ కొద్ది వారాలలోగా తగ్గించడమో లేక పూర్తిగా రద్దు చేయడమో చేయకపోతే తాము కూడా ప్రతీకార చర్యలు తీసుకోవలసి వస్తుందని యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య మండలి వారు గట్టిహెచ్చరిక చేసినట్లు ఆ మండలి ప్రతినిధి ఒకరు చెప్పారు.

బ్రిటన్‌లేబర్ ప్రభుత్వం ఎగుమతులకు రిబేట్ ఇవ్వడం, దీర్ఘకాలిక ఎగుమతి పథకాన్ని రూపొందించడం యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్యమండలి ఉద్దేశ్యాలకు విరుద్ధమని ప్రపంచ వాణిజ్యానికి హానికరమని ఆ ప్రతినిధి అన్నారు.

—:o:—

చెరకు అభివృద్ధికి రు. 90 కోటు

నాల్గవ ప్రణాళికలో కేటాయిస్తున్నట్టు ప్రకటన

న్యూ ఢిల్లీ, జనవరి 30—నాల్గవ ప్రణాళికలో వివిధ రాష్ట్రాలలో చెరకు పంట అభివృద్ధికి 90 కోట్లు రూపాయలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టినట్టు ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. దయాన్ నిన్న తెలియజేశారు.

శ్రీ దయాన్ ఇక్కడ చెరకు పరిశ్రమ అభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగిస్తూ, దానిలో 64 కోట్లు రాష్ట్రాలకు బుణ కింద, 26 కోట్లు సబ్సిడీ కిందఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

చెరకు పంటపై పరిశోధనకు నాల్గవ ప్రణాళికలో 2.14 కోట్లు కేటాయించినట్లుకూడా ఆయన వెల్లడించారు.

చతుర్థ ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధిపై చర్చ

ఆగష్టుకలా ప్రణాళిక ముసాయిదా సిద్ధం: ఉపాధ్యక్షులు అశోక్ మెహతా వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 30 :

చతుర్థ ప్రణాళికలో ఉద్దేశించిన పారిశ్రామికాభివృద్ధి యొక్క సాధారణ లక్షణాలను గురించి నిన్న ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ప్రణాళికా సంఘం మధ్య చర్చలు జరిగాయి.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా చతుర్థ ప్రణాళిక ముసాయిదా జూలై, ఆగష్టు మాసాలకు తయారవుతుందని ఆ ప్రణాళిక అసలు రూపం 1965 అంతంలోకాని, లేదా 1966 జనవరిలోకాని తయారవుతుందని చెప్పారు.

నిన్న నాలుగు గంటలపాటు జరిగిన సమావేశ లో, పారిశ్రామిక వికేంద్రీకరణ, విని మయ వస్తువుల ఉత్పత్తి, సరఫరాలలో ప్రభుత్వరంగం (పబ్లిక్ సెక్టేరుల్) పాత్ర, పెట్టుబడుల సమీక్ష, పారిశ్రామికరంగం, వ్యవసాయ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను గురించి చర్చలు జరిగాయి.

దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండుకూడా సహకరించాలని

'చరిత్రలో జాతీయ విప్లవానికి మరోపేరు మహాత్మా గాంధీజీ'

లండన్ వర్ధంతి సభలో కొత్త బ్రిటిష్ హైకమిషనర్ ఫ్రీమన్ శద్ధాంజలి

లండన్, జనవరి 31

"చరిత్రలో జాతీయ విప్లవానికి పరి చిహ్నమగా తన్ను మనలో నున్నతి మూర్తి మహాత్మా గాంధీ" అని భారతానికు బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ జాన్ ఫ్రీమన్ నిన్న లండన్‌లో జరిగిన గాంధీ వర్ధంతి సభలో శ్రద్ధాంజలి ఘటించారు.

ధైర్యశాలి, కుశాగ్రబుద్ధిశాలి, రాజకీయ చతురుడు అయిన మహాత్మ, అధికారం అహంకారంగల ఎదుటి పక్షాలను వాకచక్యంగా ఎదిరించి తన దేశ సౌభాగ్యానికి, స్వాతంత్ర్యానికి నిర్మాత అయ్యాడు అని శ్రీ ఫ్రీమన్ పేర్కొన్నారు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ అంత్యక్రియలకు హాజరైన శ్రీ స్వర్ణసింగ్ ఈ సభకి హాజరయ్యారు.

గాంధీజీని, చర్చిల్‌ను పోల్చి ప్రసంగిస్తూ "ఆ ఇద్దరికి భౌతికంగాగాని, వారి ఆశయాలలో గాని పోలికలు లేక పోవచ్చునుకాని, తమ దేశ ప్రజలకుశ్రేయస్సును ప్రసాదించి ప్రియతములైనారు" అన్న శ్రీ ఫ్రీమన్ "నిన్నటి రోజు తనను రెండు రకాలుగా కదిలించిన దినమ"న్నారు. ఇద్దరు మహోన్నత చైతన్య మూర్తుల దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటించిన రోజు నిన్న.

"యుద్ధమూర్తి, అధికారమూర్తి అయిన చర్చిల్ వేదాంతి అనికూడా మనం ఇక్కడ ఈ వారమంతా స్మరించనున్నాము, అలాగే మహాత్మాగాంధీకూడా పవిత్ర మూర్తిగా ఎంతో పోరాటాన్ని సాగించి చివరికి దేశానికి స్వాతంత్ర్యాన్ని, జాతీయ విధానాన్ని రూపొందించాడని గుర్తుకు తెచ్చుకుంటాము" అన్నారు శ్రీ జాన్ ఫ్రీమన్.

లండన్‌లో రవుండ్ టేబిల్ సమావేశాలలో పాల్గొన వచ్చినప్పుడు గాంధీజీని తాను చూశానన్నారు—శ్రీ ఫ్రీమన్. 'అప్పుడు అతన్ని బ్రిటిష్ శత్రువు, తిరుగుబాటుదారుడుగా భావించి భయపడే రోజులు. అయినా గాంధీజీ ఉపన్యాసం విన్న తరాత విషయాలలో ఏకీభావం మాలో కుదరకపోయినా అతని వ్యక్తిత్వం, వుంచితనం, మమ్మల్ని కరిగించి వేసాయని చెప్పాలి" అన్నారాయన.

"వాస్తవానికి అటు తర్వాత, నన్నీ భారత స్వాతంత్ర్య సమస్య ఆలోచింపజేసింది కూడా, హింసాత్మకంగా గాక అహింసాత్మకంగా, దేశ స్వాతంత్ర్యాన్ని సాధించగలమన్న మహోన్నత [illegible] గాంధీజీ చెప్పాలు"

—:o:—

సాంకేతిక సంస్థలకై అప్పు

అమెరికాతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 31—సాంకేతికసంస్థల అవసరాలకు అమెరికాలో తయారయ్యే సామగ్రి సేకరించటానికి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖవారు అమెరికాతో అప్పు విషయమై సంప్రతింపులు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

శాస్త్రీయ సాంకేతిక విద్యకుగాను అందులో ముఖ్యంగా సామగ్రికి తృతీయ ప్రణాళికలో శాస్త్రీయ సాంకేతిక విద్యకుగాను విదేశీ మారకంలో కేటాయించబడిన 11 కోట్ల రూపాయలకుగాను, విదేశ ఉత్పత్తి పరిస్థితిలోని క్లిష్టత మూలాన ఇంతవరకు రెండుకోట్ల రూపాయలే యదేచ్ఛా విదేశీ మారక ద్రవ్యంగా మంజూరు చేయబడింది. ద్వితీయ ప్రణాళికా కాలంలోను, తృతీయప్రణాళిక ప్రారంభంలోను స్థాపింపబడిన సంస్థలు దేశంలో తయారు అయిన సామగ్రిని సాధించుకున్నట్లు తెలుస్తున్నది.

45 లక్షల రూపాయలకు పరియగు ఆర్డర్లు ఫ్రిన్స్, జెకోస్లేవియా, హంగేరీ, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ దేశాలకు ఒసంగబడినవి. 1965 సంవత్సరంలో వ్యాపార ఒప్పందిక క్రింద ఈ దేశాలనుండి సామగ్రిని దిగుమతి చేసుకోటానికి కూడ అవకాశం ఏర్పాటు చేసుకోబడింది.

యునైటెడ్ స్టేట్స్‌లోని అధిక నిర్వాణం నుండి సామగ్రిని తెప్పించుకోటానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నవి. 200,000 డాలర్ల విలువగల సామగ్రి తయారు చేయుటకుందిగా ఇన్వెస్టులు కూడ ఉంచబడినవి.

చతుర్థ ప్రణాళికలో ఒక స్కీము సంకల్పంలో ఉంది. దాని ప్రకారం వస్తువుతం దిగుమతి చేసుకున్న సామగ్రి నకలుగ సామగ్రి ఉత్పత్తి చేయుటకు కొన్ని కొన్ని ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు కాగలవు.

—:o:—

మహాత్మాగాంధీ వర్ధంతి

బొంబాయి, జనవరి 30—ప్రభాత భేరీలు, జపితరంగ సమావేశాలు, సూర్యోదయంతో నేడు మహాత్మా గాంధీ 70 వ వర్ధంతి జరిగింది.

బొంబాయికి వచ్చినప్పుడల్లా మహాత్ముడు అనుభవిస్తున్న సలవులున్న మణిభవన్‌లో మాజీ బొంబాయి మేయర్ అధ్వర్యాన 200 మందికి పైగా కాంగ్రెస్‌వాదులు సూర్యోదయంలో పాల్గొన్నారు.

గాంధీ స్మారక నిధివారు బొంబాయి దుబు ప్రక్కల పరిశుభ్రం చేయడం, ప్రార్థనా సమావేశాల లాంటి విషయాలలో పాలొన్నవారిలో ఖాదీ గ్రామ పరిశ్రమల ఛైర్మన్ శ్రీ యు. ఎస్. కోబర్ కూడా వున్నారు.

ఢిల్లీలో రిపబ్లిక్ ఉత్సవాలలో పాల్గొనడానికి వచ్చిన నికోబార్ ప్రతినిధి శ్రీ ఫెడ్ కోమా ఒక పేము సంచిని అంబులతో వున్న ఒక బాణాన్ని రక్షణ మంత్రి శ్రీ చవాన్‌కు బహూకరించారు

ఎగుమతి అయ్యే చిత్రాల పరిశీలనకు సలహా బోర్డు

న్యూఢిల్లీ, జనవరి 31: చిత్రాలను ఎగుమతికిఅనుమతిచేయుముందు వాటినిక్షుణ్ణంగా పరిశీలించడానికిగాను భారత ప్రభుత్వం బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ నగరాలలో వేర్వేరు సలహా బోర్డులను ఏర్పాటు చేసింది.

ఫిబ్రవరి మొదటి తేదీనుండి ఈ బోర్డులు తమ పనిని ప్రారంభిస్తాయి.

చిత్రాలను పరిశీలించి అవి అశ్లీలయుతంగా ఉన్నాయో లేదో ఆనిషయంపై కస్టమ్సు కలెక్టర్లకు సలహా ఇవ్వడమే ఈ బోర్డుల పని.

ఈ బోర్డులలో ఏదైనా ఒకదాని సర్టిఫికేటు ఉంటేనేకాని చిత్రాలయొక్క ఎగుమతి అనుమతింపబడదు. అయితే ఫిల్ముకు సెన్సార్ బోర్డునుండి సర్టిఫికేటు ఉన్నట్లయితే, అంతర్రాష్ట్రీయ ప్రదర్శనానికి సెన్సార్ వారు అనుమతించిన దానికన్నా అధికంగా చిత్రంలో ఏమీ లేకుండా ఉన్నట్లయితే ఆ చిత్రాలయొక్క ఎగుమతికి తిరిగి ఈ బోర్డుల సర్టిఫికేటులు అవసరంలేదు.

—:o:—

మద్రాసులో చర్చిల్‌కు స్మారకసభ

మద్రాసు, జనవరి 30: సెంట్ జార్జి కోటలోని వాలుగు శతాబ్దాల నాటి సెంట్ మేరీస్ చర్చిలో జరిగిన చర్చిల్ ప్రార్థన సభకు భారత ఆఖరి గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి హాజరైనారు.

మద్రాసు తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి చర్చిల్‌కు జోహార్లర్పించారు.

మద్రాసులోని ఇంగ్లండు డిప్యూటీ హైకమిషనర్ శ్రీ డబ్ల్యు. జె. ఎం. పాటర్సన్ కూడా చర్చిల్‌కు జోహార్లర్పించారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 31 : రుమేనియా, అటవీ సంపద మంత్రి శ్రీ మిహైల్‌సుబెర్ నిన్న సాయంత్రం బొంబాయినుండి ఇక్కడికి చేరుకున్నారు.

విదేశ వ్యవహారాల ఉపమంత్రి విదేశాల పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 31 : కొన్ని ఆఫ్రికా రాజ్యాలలో మూడు వారాల పాటు సర్వటించడానికి భారత విదేశ మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీదినేష్‌సింగ్ సోమవారంబయలుదేరుతున్నారు.

ఆయన ఫిబ్రవరి 18—20 తేదీలలో గాంబియా (పశ్చిమాఫ్రికా) స్వాతంత్రదినోత్సవాలలో భారత్ తరఫున పాల్గొంటారు.

ఆయన పర్యటించే దేశాలలో అల్జీరియా, మొరాక్కో, సెనెగల్, లైబీరియా, సిర్రా— లియోన్, గినియాలు ఉన్నాయి.

శ్రీ సింగ్ తన పర్యటనలో ఉభయ దేశాలకు కావలసిన విషయాల గురించి రాబోయే ద్వితీయ ఆఫ్రేసియా సమావేశం గురించి ఆయా ప్రభుత్వ నాయకులతో మాట్లాడుతారు.

మే వరకు అల్జీరియా సమావేశం వాయిదా పడ్డదనే వార్త గురించి ఇంతవరకు అధికార పూర్వకంగా ఏమీ సమాచారం లేక పోయినప్పటికీ, ఫిబ్రవరి 8వ తేదీన ఈ సమావేశానికి సన్నాహాలు చేసే స్థాయీ సంఘం అల్జీర్స్‌లో సమావేశమయినప్పుడు లాంఛనంగా ఈ విషయమై ఒక ప్రకటన జరుగ వచ్చని భావించ బడుతోంది.

"వైద్య విజ్ఞాన శాస్త్రంలో ఇతోధిక కృషి ముఖ్యం"

జాతీయ వైద్య శాస్త్ర మండలిలో ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 31 :

ఇతర దేశాలు తమకై సాధించుకొన్న విజ్ఞానాన్ని మూటి మన దేశ వైద్య శాస్త్రజ్ఞులు తృప్తిపడి పూరుకోరానీ, వైద్య శాస్త్రాభివృద్ధికై తాము కూడ కృషిచేసి నూతన విషయాలను కనుగొనాలనీ ఉప రాష్ట్రపతి జకీర్ హుస్సేన్ నేడు శాస్త్రజ్ఞులను ఉద్బోధించారు.

భారత వైద్య విజ్ఞానమండలి స్నాతకోపన్యాసం ఇచ్చి ఉపరాష్ట్రపతి పై విధంగా అన్నారు. ముప్పయి ఇద్దరు శాస్త్రజ్ఞులకు ఆయన పట్టాలు ప్రదానం చేశారు.

వైద్య విద్యా బోధనకు, పరిశోధనకు, అనువైన కార్యక్రమాలు తయారు చేయవలసిందిగా ఆయన విజ్ఞాన మండలి సభ్యులను కోరారు. వైద్య కళాశాలలో పరిశోధన కావించే వివిధ సంస్థలను సంఘటిత పరచి ప్రోత్సహించవలసిందిగా ఆయన ప్రబోధిస్తూ "ఆ విధంగా జరిగినప్పుడే, భారత వైద్య శాస్త్రజ్ఞులే భారతీయ పద్ధతిలో ఈ దేశంలోని వైద్య సమస్యలు పరిష్కరింపబడటానికి వీలు కలుగుతుంది" అని అన్నారు.

మానవాళి పురోభివృద్ధికై ఆహార సంబంధమైన లోపాలను పక్కకిడ్చటం ఎంతో ముఖ్యమని ఆయన శాస్త్రజ్ఞులకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యాధుల నిరోధానికి మార్గాలు కనుగొనటమేకాక, వ్యాధులు విస్తరించడానికి గల కారణాలను కూడ పరిశోధించాలని ఆయన అన్నారు.

డాక్టర్ ఎస్. ఎస్. ఆనంద్ అధ్యక్షోపన్యాసం యిస్తూ వైద్యశాస్త్రంలో ప్రతి విభాగంలోనూ జాతీయ స్థాయిలో పరీక్షలు పెట్టడంద్వారా విజ్ఞానాభివృద్ధికి వీలు కలుగజేయాలని ఈ విషయంలో ఆలస్యం తగదని, అన్నారు.

ఉన్నత పట్టభద్ర పరీక్షలను భారత ప్రభుత్వం ప్రోత్సాహించేత దేశానికంతకు ఒకే స్థాయి గల పరీక్షలు నిర్వహించటానికి సభలకాలు గా మండలి తయారుచేసి కేంద్రప్రభుత్వానికి సంపటం జరిగింది. ఈ పథకాన్ని నిర్వహించటానికి ఈ మండలి ఇప్పటికప్పుడే తమ సంసిద్ధతను ప్రభుత్వానికి తెలియచేసింది. ప్రభుత్వం ఇంత వరకు తమ నిర్ణయం ప్రకటించలేదు.

—:o:—

రిపబ్లికన్ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 31 : అఖిలభారత రిపబ్లిక్‌పార్టీ కార్యవర్గం మహారాష్ట్రలోని అమరావతిలో ఫిబ్రవరి 3, 4 తేదీలలో సమావేశమయి ఇటీవల పార్టీ కోసం ద్వారక కోర్కెలకు మద్దతుగా జరపాలని నిశ్చయించిన సత్యాగ్రహాన్ని విరమించుకొనాలో, లేదో నిర్ణయిస్తుంది.

ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్న తర్వాత ఈ విషయాన్ని రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ బి. కె. గైక్వాడ్ (ఎం. పి.) నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ గైక్వాడ్ మరి ముగ్గురు తన పార్టీ సభ్యులతో కలసి ప్రధాని శ్రీ శాస్త్రితో తమ కోర్కెల గురించి చర్చించారు. ఆ చర్చలలో భూమిలేని వారికి భూమిని నివ్వడం, భూస్వామ్యాన్ని స్వీకరించినవారికిమాదిరి షెడ్యూల్డ్ కులవారికి ఉన్న సౌకర్యాలను కలిగించేయడం, ఇటీవల పార్టీ జరిపిన సత్యాగ్రహంలో అరెస్టులున్న తమ పార్టీవారిని విడుదలచేయడం, నూరలను విషయాలుకూడ ఉన్నాయి. శ్రీ గైక్వాడ్ చెప్పిన ప్రకారం దేశంలో పలు ప్రాంతాలలో దాదాపు రెండువందల మంది రిపబ్లికన్ పార్టీవారు జైళ్ళలో ఉన్నారని తెలుస్తోంది.

మద్రాస్ బ్లీడింగ్

న్యూఢిల్లీ, జనవరి 30 : మద్రాసు బ్లీడింగ్ చట్టాల ఎగుమతి ధరలలో కనిష్ఠ గరిష్ఠ ప్రమాణాలను మార్చుతూ కొత్త రేటనం నిర్ణయించారు. ఏప్రిల్ 1, 1965 నుంచి అమలుకానున్న ఈ ధరలు ఇలా ఉన్నాయి. కనీస ధర చదరపు గజానికి 50 సెంట్లు, మన రూపాయలతో 250 పైసలు. గరిష్ఠ ధర 60 సెంట్లు (3 రూపాయలు.

ఈ విషయం వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

జిల్లాల్లో పరిపాలనా వ్యవస్థ క్షీణస్థితి

శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరిక: ఉద్యోగుల నిర్లక్ష్య ధోరణిపై నిశిత విమర్శ

(స్వకీయ విలేఖరి) నెల్లూరు, జనవరి 30

పంచాయతీల దక్షతాన్ని, దాని నిబంధనావళిని గ్రామీణాభివృద్ధి అవసరాలకు అనువైన రీతిని పునః పరిశీలించి, సవరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నెల్లూరు జిల్లా పంచాయతీల మండలి సమావేశంలో శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, నిబంధనావళికి అవకతవక వ్యాఖ్యానాలు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల శాఖను నిశితంగా విమర్శించారు. పరిపాలనా సంబంధమైన లోపాలకు అనుమర్థులైన ఉద్యోగ బృందాలు కారణమని అంటూ ఈ బాధ్యాన్ని తగిన ఆధారాలతో నిర్వహిస్తున్నామా లేదా అనేది సర్—చంద్రపరిశీలించుకొని, ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. పేదలకు, బలహీనులకు ఉద్దేశించిన అనేక సహాయాలు నిజంగా వారికి చేరుతున్నదనే విషయంలో తనకు అనుమానాలు కలవంటూ బావుల సబ్సిడీలు, ఎరువుల అప్పులు వగైరాలు దుర్వినియోగం కావడాన్ని ఉదహరించారు. పేద వర్గాలకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ చట్టాన్ని, నిబంధనలను సవరించవలసిన అవసరం కలదని అంగీకరించారు.

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి స్వాగత పత్రం సమర్పిస్తూ భూమి శిస్తులను పూర్తిగా పంచాయతీలకు ఇవ్వాలని, పి. ఎల్. 480 (అమెరికా) నిధులతో కొంత పంచాయతీలకు కేటాయించాలని, పంచాయతీ రాజ్య ఉద్యోగ బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ) ప్రసంగిస్తూ అధికార వికేంద్రీకరణ అనేది నిజమైనదైతే ఉద్దేశ్యానికి అనువుగా అమలు జరపడం లేదని, ప్రజా ప్రతినిధులను పూర్తిగా విశ్వసించడం లేదని చెప్పారు. ఉదాహరణగా పంచాయతీ సమితి అధ్యక్షుడు ఉత్తర విగ్రహంగా ఉన్నాడని, బీ. డీ. ఓ లకు సర్వాధికారాలు ఇచ్చారన్నారు. ఈ పరిస్థితులను మార్పు చేయాలన్నారు. శ్రీ విజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ రాజ్యంలో వృద్ధి పరిపాలనకు వస్తే చెప్పడం అవసరం అన్నారు. శ్రీ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి కూడా పంచాయతీలచట్టాన్ని సవరించాలని కోరారు.

వ్యవహరించేటట్టు చూడాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు సభకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ నాడు అప్పగింత పెట్టిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నామా లేదా అనేది సర్—చంద్రపరిశీలించుకొని, ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. పేదలకు, బలహీనులకు ఉద్దేశించిన అనేక సహాయాలు నిజంగా వారికి చేరుతున్నదనే విషయంలో తనకు అనుమానాలు కలవంటూ బావుల సబ్సిడీలు, ఎరువుల అప్పులు వగైరాలు దుర్వినియోగం కావడాన్ని ఉదహరించారు. పేద వర్గాలకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ చట్టాన్ని, నిబంధనలను సవరించవలసిన అవసరం కలదని అంగీకరించారు.

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి స్వాగత పత్రం సమర్పిస్తూ భూమి శిస్తులను పూర్తిగా పంచాయతీలకు ఇవ్వాలని, పి. ఎల్. 480 (అమెరికా) నిధులతో కొంత పంచాయతీలకు కేటాయించాలని, పంచాయతీ రాజ్య ఉద్యోగ బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ) ప్రసంగిస్తూ అధికార వికేంద్రీకరణ అనేది నిజమైనదైతే ఉద్దేశ్యానికి అనువుగా అమలు జరపడం లేదని, ప్రజా ప్రతినిధులను పూర్తిగా విశ్వసించడం లేదని చెప్పారు. ఉదాహరణగా పంచాయతీ సమితి అధ్యక్షుడు ఉత్తర విగ్రహంగా ఉన్నాడని, బీ. డీ. ఓ లకు సర్వాధికారాలు ఇచ్చారన్నారు. ఈ పరిస్థితులను మార్పు చేయాలన్నారు. శ్రీ విజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ రాజ్యంలో వృద్ధి పరిపాలనకు వస్తే చెప్పడం అవసరం అన్నారు. శ్రీ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి కూడా పంచాయతీలచట్టాన్ని సవరించాలని కోరారు.

మార్చి 4 న కేరళ ఎన్నికలు

అధికార ప్రకటన

త్రివేండ్రం, జనవరి 31: నూతనశాసన సభ సభ్యులను ఎన్నుకొనడానికి కేరళప్రజలు మార్చినెల 4 వ తారీఖున తమ వోట్లు దాఖలు చేస్తారు. కేరళగవర్నరు ఈ విషయమై ఒక అధికార ప్రకటన చేస్తూ నూతన శాసన సభకు గల 133 స్థానాలకు వివిధ నియోజకవర్గములనుండి ప్రతినిధులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకారంగానే ఎన్నికల కమిషనరు ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించారు.

నామినేషను ఫిబ్రవరి 6 వ తేదీ దాఖలు చేయబడును. పరిశీలన ఫిబ్రవరి 8 ఉపసంహరణ ఆఖరు ఫిబ్రవరి 11. ఎన్నిక మార్చి 4.

మార్చి 10 వ తారీఖులోగా ఎన్నిక పూర్తి అవుతుంది. ఉదయం 7 గంటలనుండి సాయంకాలం 5 గంటలవరకు వోట్లు దాఖలు చేయటం జరుగుతుంది.

కేరళలో మొత్తం వోటర్ల సంఖ్య 85,37,792 8289 పోలింగ్ స్టేషనులు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబడి సక్రమంగా వోటర్లు తమ వోట్లు దాఖలు చేయటానికి వినియోగపడుతవి.

ఇదివరకటి శాసన సభలో ఉన్న ఏడు ద్విసభ్య నియోజకవర్గాలు యిప్పుడు రద్దు చేయబడినవి. ఇప్పుడున్న నియోజక వర్గాలన్నీ ఏకసభ్య నియోజకవర్గాలే. రద్దుచేయబడిన శాసన సభ సభ్యుల సంఖ్య 126. ఇంకా కరు నామినేటు చేయబడిన సభ్యుడు.

—:o:—

శ్రీ బిస్టా తాజ్‌మహల్ సందర్శనం

ఆగ్రా, జనవరి 31 : నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీకీర్తి నిధి బిస్టా ఆగ్రాలో ఒక రోజు పర్యటన జరుపుతూ నిన్న ఉదయం తాజ్ మహల్‌నుసందర్శించారు.

శ్రీ బిస్టా తాజ్ మహల్ శిల్ప నైపుణ్యాన్ని, నిర్మాణపు సౌందర్యాన్ని తిలకించి ముగ్ధులయి అక్కడ ఒక గంటసేపు గడిపారు.

అతర్వాత ఆయన ఆగ్రాకోటను సందర్శించారు. నిన్న సాయంత్రం ఢిల్లీకి బయలుదేరేముందు శ్రీ బిస్టా జమునానది దగ్గర ఉన్న ఇతాంద్—ఉల్—ఖ్వా సమాధిని, సికిందర్ వద్దగల అక్బర్ సమాధిని సందర్శించాల్సివుంది.

విజయవాడ వాస్తవ్యులు, ప్రముఖ ఆటోమొబైల్ ఇంజినీయర్ గొర్తి అన్నయ్యాచార్యులు. A. M. E. A., గారు 30-1-1965 వ తేదీన, తన భార్య, ఏగురు కుమారులు, ఒక కుమార్తెను దుఃఖసాగరమున ముంచి పరమపదించిరి.



ఇట్లు
సోదరులు,
గొర్తి కామరాజు, గున్నరాజు,
సూర్యనారాయణ, వారాయణమూర్తి

5 విశిష్ట లక్షణాలు ఫిలిప్స్ ఫిలెట్టా రేడియోని ఉత్తమమైనదిగా చేస్తాయి

1 వాస్తవమైన 3-బాండ్ సెట్ వీలైనంతవరకు అత్యధికంగా స్టేషనులను ఆవరించుకొని ఉండును.

2 ఇమిడికగా 'లో-లైన్' క్యాబినెట్ ట్యూనింగ్ సౌలభ్యానికి థర్మా మీటర్ డయల్.

3 అతి స్వచ్ఛమైన శబ్ద గ్రహణానికి విశిష్టమైన సెలక్షన్.

4 లో నోటులను అభివృద్ధి పరచిన పద్ధతిలో ప్రతి జనింప బేయుటకు ప్రత్యేకముగా విధానింప బడిన లౌడ్‌స్పీకరు.

5 వాస్తవికంగా సంతృప్తి కరమైన వాల్యూముకు విశిష్టమైన ఎలెక్ట్రికల్ ఔట్‌పుట్.



PHILIPS

మోడల్ : బి2సిఎ37యు ఎసి/డిసి
4 వోవర్ వాల్వులు, 3 వేవ్ బ్యాండులు.
వెల : రూ. 245/-
ఎక్సైజు సుంకంతో సహా (ఇతర పన్నులు అదనము)

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
విశిష్టమైన శబ్దగ్రహణానికి
ఫిలిప్స్ ఆంటెన్నా వాడండి.
ఆదర్శమైన ఔట్ డోర్ ఏరియల్

మీ ఫిలిప్స్ రేడియో డీలరుని అడగండి.
పరిపైన రేడియో పెట్టెను తీసుకొని మంచి ప్రతిఫలాన్ని పొందడానికి ఇతడు మీకెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తారు. ప్రతి ఫిలిప్స్ డీలరు దగ్గర ఫిలిప్స్ ప్యాక్టరీలో తర్ఫీదు పొందిన శిక్షణార్థులుంటారు. నమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సినీ ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, తణుకు. (ప. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, చౌక్ బజార్, కర్నూలు
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ జంక్షన్, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వాసవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంపర్తి (వి. ఉ.) గుంతకల్లు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

అధికారభాష చేస్తేనే హిందీ అభివృద్ధి

మెరార్జీభావం: దక్షిణాదిన జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళనపై విమర్శ

(స్వకీయ విలేఖరి) తిరుపతి, జనవరి 31 :

హిందీని అధికార భాషచేసి, ఆ భాషలో పరిపాలనా వ్యవహారాలను నిర్వహిస్తేతప్ప, ప్రజలు ఆ భాషను నేర్చుకునేందుకుగాని, దానిని అభివృద్ధి పరచేందుకుగాని వీలుకాదని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య హిందీ అనుసంధాన భాషగా ఉండక తప్పదనీ, ఇందుకు అంగీకరించనివారు ఏ నాటికైనా దిగొక తప్పదనీ కూడా శ్రీ దేశాయ్ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. "మాట పరగను ఏదో ఒక ప్రాంతంలో ఉన్న జనంలో 50 శాతం మందిగాని, అంతకంటే ఎక్కువ మందిగాని భారత సామ్రాజ్య నుంచి విడిపోవాలని కోరారే అనుకుందాం. అయితే అందుకు నేను అంగీకరిస్తానంటారా ?" అని ఆయన ఒక ప్రశ్న లేవదీసి, "లేదు, అల్పాలోచనవారిని నేను ఆణిచివేస్తాను." అని తమకు తామే సమాధానం చెప్పుకున్నారు.

శ్రీ దేశాయ్ ఇంకా ఇలా అన్నారు : "దక్షిణ భారత దేశం మన సంస్కృతికి నిలయం. విదేశీయుల దండయాత్రలకు, పరిపాలనకు గురి అయినా దక్షిణ దేశం మన సంస్కృతిని పరిరక్షించింది. దక్షిణాది వారు మన ప్రాచీన జీవన విధానానికి చిహ్నంగా ఉన్నారు. వారిలో చాలా మంది ఇంగ్లీషు చదువుకున్నా, నిరాడంబరమైన జీవితం గడుపుతున్నారు.

"మద్రాసు రాష్ట్ర ప్రజలు చాలా చురుకైనవారు. అయినప్పటికి దురదృష్టవశాత్తు హిందీ సమస్యపై వారిలో కొంత మంది తప్పుబడుగు వేస్తున్నారు."

హిందీని అభిమానిస్తున్నవారు ఆ భాషను నేర్చుకుంటున్న వారు సైతం హిందీని అధికార భాషగా అమలు చేయటంలో ప్రభుత్వం చాలాతొందర పాటుగా వ్యవహరిస్తోందన్న భావానికి గురి అవుతున్నారని విలేఖరులు సూచించగా శ్రీ మొరార్జీ ఇలా అన్నారు : "అది పరిపాటి. హిందీని అధికార భాష చేస్తే తప్ప ప్రజలు దానిని నేర్చుకోరు. ఆ భాషను అభివృద్ధి పరచే వీలు ఉండదు. ఉదాహరణకు మద్రాసు ప్రభుత్వాన్నే తీసుకోండి. అది పరిపాలనా వ్యవహారాలకు ఇంగ్లీషును వినియోగించుకుంటోంది. కనుకనే తమిళం అభివృద్ధి చెందటంలేదు. తమిళంలో ఏవాస్త అభివృద్ధి అంటూ కనిపిస్తోందంటే అది పూర్వ మెప్పుడో సాధించిన అభివృద్ధి కాని, ఇటీవల సాధించింది కాదు. అందువల్లనే మద్రాసు ప్రభుత్వం తమిళంలోనూ, ఆంధ్రప్రదేశ్ తెలుగులోనూ వ్యవహరించడం అవసరం. అయితే వివిధ రాష్ట్రాల మధ్య హిందీ అనుసంధాన భాషగా ఉండాలి. హిందీని అధికార భాషగా చేస్తేనే అది శీఘ్రంగా అభివృద్ధి చెందుతుంది. అప్పుడే ఆ భాష ఇతర భాషల నుంచి పదాలను, ప్రయోగాలను స్వీకరించడం, తాను ఇతర భాషలను పవిత్రం చేయటం జరుగుతుంది."

పార్లమెంటరీ కార్యక్రమ సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని ఒక విలేఖరి తమను ప్రశ్నించగా, తిరుపతికి వచ్చినందువల్ల ఆ సమావేశానికి హాజరుకాలేక పోయానని శ్రీ దేశాయ్ ప్రత్యుత్తర మిచ్చారు. అదేకాక అన్ని వ్యవహారాలు ఒక్క చెట్టుకు రాగలేనందున అక్కడ శ్రీ రామలింగం ఉన్నారనీ, సమావేశంతో అక్కడ మంది ఉంటే సరిగానూ, శీఘ్రంగానూ పని రూపాలకు వచ్చే అవకాశం ఉంటుందని కూడా ఆయన అన్నారు.

ట్రస్టీలుగా దేవాలయాల నిర్వహణ చాలా చక్కగా ఉన్నదని చెబుతూ, భక్తులు చెల్లిస్తున్న కానుకలను సద్వినియోగ పరచుస్తుండటంకు తిరుపతి దేవస్థానం నిర్వహక అధికారి శ్రీ మొరార్జీ అభినందించారు.

రిపబ్లికన్ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 31 : అఖిలభారత రిపబ్లిక్‌పార్టీ కార్యవర్గం మహారాష్ట్రలోని అమరావతిలో ఫిబ్రవరి 3, 4 తేదీలలో సమావేశమయి ఇటీవల పార్టీ కోసం ద్వారక కోర్కెలకు మద్దతుగా జరపాలని నిశ్చయించిన సత్యాగ్రహాన్ని విరమించుకొనాలో, లేదో న